# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01   సంచిక : 272,   ఎడిటర్: మార్పు సాయి కుమార్   పేజిలు : 08,   వెల రూ. 5రూ/   ఆదివారం -02 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## మధ్య తరగతి నుంచి పదేళ్లలో రూ.54.18 లక్షల కోట్లు వసూలు చేశారు: ఖర్గే



పదేళ్ల పన్నులు వసూలు చేసి ఇప్పుడు మినహాయింపు అంటోందని విమర్శ

పాపాలు చేశాక భక్తిమార్గంలో నడవాలనుకుంటున్నట్లుగా బీజేపీ తీరు ఉందని మండిపాటు

మోదీ ప్రభుత్వం ప్రశంసల కోసం తాపత్రయపడుతోందని ఆగ్రహం

2

## రక్షణ రంగానికి రూ. 6.81 లక్షల కోట్లు.. గతేడాది కంటే ఎంత పెరిగిందంటే?



న్యూఢిల్లీ : నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రెండో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2025 బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.6.81 లక్షల కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే రక్షణ రంగ కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. మిగతా..2లో

## కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఎద్దేవా



2

బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా బడ్జెట్ ఉందంటూ వ్యాఖ్య

ప్రభుత్వ దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉందని విమర్శ

# దేశ చరిత్రలో తొలిసారిగా రూ.50 లక్షల కోట్లు దాటిన బడ్జెట్...

## రికార్డు స్థాయిలో 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

- పార్లమెంటులో బడ్జెట్ ప్రకటన
- 2025–26 బడ్జెట్ మొత్తం రూ.50,65,345 కోట్లు
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం.
- బహుమతిగా అందుకున్న చీరను బడ్జెట్ వేళ ధరించిన నిర్మలా సీతారామన్.. ఎవరిచ్చారంటే?
- ఈసారి గోధుమవర్ణం చీర, ఎరుపు రంగు బ్లౌజ్, శాలువాతో మంత్రి





ఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర 2025–26 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ఉదయం లోక్‌సభలో ప్రవేశపెట్టారు 8వ సారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు ఆర్థికమంత్రి నిర్మల. దేశమంటే మట్టి కాదోయ్.. మనుషులోయ్ అంటూ గురజాడ పద్యాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని మొదలు పెట్టారు. అధిక వృద్ధి సాధిస్తున్న దేశాల్లో భారత్ ఉందని.. ఆరు రంగాల్లో సమూల మార్పులు వచ్చాయన్నారు. రైతులు, మహిళలు, పేదవర్గాల అభివృద్ధే తమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. పేదరికం నిర్మూలనే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సమ్మిళిత అభివృద్ధి, పెట్టుబడుల సాధనే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. గత పదేళ్లలో సాధించిన అభివృద్ధే తమకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు.

పప్పు ధాన్యాల కోసం ఆరేళ్ల పాటు ప్రణాళిక రూపొందించామని.. ప్రయోగాత్మకంగా పీఎం ధన్‌ధాన్య కృషి యోజన తీసుకొచ్చామన్నారు. 17 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధాన దృష్టి సారించినట్లు తెలిపారు. మూడు రకాల పప్పు ధాన్యాల్లో స్వయం సంవృద్ధి సాధించామన్నారు. బిహార్‌లో మఖానా రైతుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అధిక దిగుబడి విత్తనాల కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.



2

## హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది: సీఎం చంద్రబాబు

### మోటకట్ల గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ

ఏపీ ముఖ్యమంత్రి అన్నమయ్య జిల్లా మోటకట్లలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సామాజిక పెన్షన్లను స్వయంగా అందించారు. ఓ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేశారు. అనంతరం ఆటోడ్రైవర్లతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిగతా..2లో

## వేతన జీవుల ఖాతాల్లో కోతలు, వాతల్లేవ్.. రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్: బండి సంజయ్



2

- వేతన జీవుల బంగారు భవితకు ప్రణాళికలు మాత్రమే ఉంటాయన్న బండి సంజయ్
- ఇది పద్దు మాత్రమే కాదు... ప్రతి కుటుంబంలో సంతోషాల పొద్దు అని కితాబు
- దేశంలోని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసేలా బడ్జెట్ ఉందని వెల్లడి

## కేంద్ర బడ్జెట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు రియాక్షన్.. ఏమన్నారంటే?



- కేంద్ర బడ్జెట్ 2025–26 పై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు.
- వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం
- పార్లమెంటులో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం
- ఇది ప్రగతిశీల, ప్రజా బడ్జెట్ అని చంద్రబాబు కితాబు

## నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై

# ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం

### కేంద్ర బడ్జెట్... కమాండ్ కంట్రోల్ రూంలో రేవంత్ రెడ్డి కీలక భేటీ

- భేటీలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు
- కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిందేమిటి? ఇచ్చిందేమిటంటూ ముఖ్యమంత్రి అసంతృప్తి
- బడ్జెట్‌పై శ్రీధర్ బాబు అసహనం



హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మేం ఏం అడిగాం... మీరు ఇచ్చింది ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ, ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారని సమాచారం. రాష్ట్రంలో అనుసరించాల్సిన ఆర్థికపరమైన విధానాలు, పథకాల ప్రాధాన్యతపై వారు చర్చించారు.

బడ్జెట్‌పై శ్రీధర్ బాబు

దేశ జీడీపీలో ఎక్కువ భాగం తెలంగాణదే అయినప్పటికీ, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన నిధుల వాటా తప్పనిసరిగా రావాలని ఆయన అన్నారు. పక్క రాష్ట్రానికి, ఇతర రాష్ట్రాలకు నిధులు ఎందుకు ఇచ్చారనే ఆలోచన తెలంగాణ ప్రజల్లో కలగకుండా ఉండాలంటే, ఇక్కడి బీజేపీ నాయకులు నిధులు తీసుకురావాలని ఆయన అన్నారు.

# నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు

## అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

మోటకట్ల గ్రామంలో పెన్షన్ల పంపిణీ

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఐటీ ఉద్యోగులు, ప్రజలతో చంద్రబాబు ముఖాముఖి



అన్నమయ్య జిల్లా : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లి మండలం మోటకట్లలో ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు వారికి స్వయంగా పెన్షన్ అందించారు. అంతకముందు సంబేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మోటకట్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెన్షన్ దారులు, ఐటీ ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

నాలెడ్జ్ పెంచుకోండి

నాలెడ్జ్ పెంచుకుని కష్టపడి పనిచేస్తే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చు. నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు. ఒకప్పుడు నేను ఐటీని ప్రమోట్ చేశాను. అప్పుడు ఎవరికీ ఐటీ అంటే తెలీదు. బిల్ గేట్స్ ఇంటర్నెట్ తీసుకొచ్చాక ప్రపంచమంతా కుగ్రామంగా మారింది. మిగతా..2లో

## ఏపీలో పెరగనున్న భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు



అమరావతి : ఏపీ రాష్ట్రంలో నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువ పెరగనుండటంతో.. గత రెండు రోజుల పాటు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ధరలు పెరగకముందే తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రజలు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. దీంతో కొన్నిచోట్ల సర్వర్లు మొరాయించాయి. దీంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆలస్యమైంది. దీంతో పలు ప్రాంతాల్లో రాత్రి 10 గంటల వరకు రిజిస్ట్రేషన్ల చేపట్టారు అధికారులు. ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ మిగతా..2లో

## నిర్మలా సీతారామన్ రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగమిదే... పలు రికార్డులు నమోదు




**75 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్**

**2024లో ఎన్నికలకు ముందు 56 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్**

**8 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళగా రికార్డు**

**సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం రికార్డు కూడా నిర్మలా సీతారామన్‌దే**

# ఏపీలో పెరగనున్న భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు

మొదటి పేజి తరువాయి

విలువలు పెంచుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద కొనుగోలుదారుల రద్దీ కొనసాగుతోంది.

గురువారం ఒక్క రోజే 14,250 రిజిస్ట్రేషన్లు నమోదు:

గడిచిన రెండు రోజుల్లో సాధారణం కంటే రెట్టింపు స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రద్దీ పెరిగింది. గురువారం ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా 14,250 రిజిస్ట్రేషన్లు జరిగినట్టు తెలుస్తోంది. ఒక్కరోజులోనే ప్రభుత్వానికి రూ. 107 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. శుక్రవారం కూడా అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరిగినట్టు పరిస్థితిని బట్టి అర్థమవుతోంది. మామూలుగా అయితే ప్రతి రోజు సగటున 7 వేల నుంచి 8 వేల వరకూ రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. దీని వల్ల రూ.25-30 కోట్ల వరకు ఆదాయం వస్తుంటుంది. అత్యధికంగా గుంటూరు జిల్లాలో 1184, ఎన్టీఆర్ జిల్లాలో 946, ప్రకాశం జిల్లాలో 944 రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ఇక అత్యల్పంగా అల్లూరి జిల్లాలో ఒక్క రిజిస్ట్రేషన్ కూడా జరగని పరిస్థితి ఉంది. గత మూడ్రోజుల నుంచి 150 నుంచి 170 రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో సర్వర్లూ సైతం మొరాయించాయి. ఇటు గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రాష్ట్రంలో ఎక్కడాలేని రద్దీ కనిపిస్తోంది. గ్రోత్ కారిడార్లలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నారు. ఛార్జీల పెంపు సాధారణంగా 15 నుంచి 20 శాతం మధ్య ఉంటుంది. గతంలో రిజిస్ట్రేషన్ విలువల పెంపు శాస్త్రీయ పద్ధతిలో చేయలేదని, దీని కారణంగా చాలా చోట్ల భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెంచకూడదని ప్రభుత్వం నిర్ణయించింది.

# నిర్మలా సీతారామన్ రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగమిదే... పలు రికార్డులు నమోదు

న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈరోజు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. నిర్మలా సీతారామన్ ఈసారి కేవలం 75 నిమిషాల బడ్జెట్ ప్రసంగం మాత్రమే చేశారు. గతంలో సుదీర్ఘమైన బడ్జెట్ ప్రసంగాలు చేసిన వారి జాబితాలో నిర్మలా సీతారామన్ కూడా ఉన్నారు. కానీ ఈసారి ఒక గంటా 15 నిమిషాలు మాత్రమే బడ్జెట్ ప్రసంగం చేశారు. నిర్మలా సీతారామన్‌కు ఇది రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగం. ఇంతకుముందు, 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో 56 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేశారు. ఇక, నేటి బడ్జెట్ ప్రసంగం ద్వారా నిర్మలా సీతారామన్ పలు రికార్డులను సొంతం చేసుకున్నారు. అత్యధికసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా, అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు. 2020లో నిర్మలా సీతారామన్ 2 గంటల 40 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం చేశారు. బడ్జెట్ చరిత్రలో ఇది సుదీర్ఘ ప్రసంగం. నిర్మలా సీతారామన్ 2019లో 137 నిమిషాలు, 2020లో 160 నిమిషాలు, 2021లో 110 నిమిషాలు, 2022లో 93 నిమిషాలు, 2023లో 87 నిమిషాలు, 2024 మధ్యంతర బడ్జెట్ సందర్భంగా 56 నిమిషాలు, 2024 పూర్తిస్థాయి బడ్జెట్ సందర్భంగా 85 నిమిషాలు, ప్రస్తుత 2025 బడ్జెట్ సందర్భంగా 75 నిమిషాల పాటు ప్రసంగం చేశారు.

# కేంద్ర బడ్జెట్లో ఏపీని దారుణమైన రీతిలో విస్మరించారు: జైరాం రమేశ్

న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఎన్నికలు ఉన్నందునే బీహార్ కు భారీ బొనాంజా ప్రకటించారని, అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దారుణమైన రీతిలో విస్మరించారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శనాస్త్రాలు సంధించారు. బీహార్ కు భారీ ఎత్తున వరాలు ప్రకటించడం ఆశ్చర్యమేమీ కలిగించలేదని, ఈ ఏడాది బీహార్ లో ఎన్నికలు జరగనుండడమే అందుకు కారణమని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వానికి బీహార్, ఏపీ వెన్నుదన్నుగా ఉన్నాయని... కానీ బీహార్ కు భారీ కేటాయింపులు చేసి, ఏపీ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు... ఎందుకని? అని జైరాం రమేశ్ సూటిగా ప్రశ్నించారు. అంతేకాదు, వార్షిక బడ్జెట్ ను రూపొందించిన విధానంపైనా ఆయన విమర్శలు చేశారు. "ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ నాలుగు రంగాల్లో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొంటోంది. అవి 1. వాస్తవ వేతనాల స్తంభన 2. సామూహిక వినియోగంలో సరళత్వం లోపించడం 3. ప్రైవేట్ రంగంలో మందగించిన పెట్టుబడుల రేటు 4. సంక్లిష్టమైన సమస్యాత్మక జీఎస్టీ విధానం. ఈ రుగ్మతలను నయం చేయడానికి నేడు ప్రకటించిన బడ్జెట్ ఏమాత్రం సరైనది కాదు. కేవలం ఆదాయపన్ను చెల్లింపుదారులకే ఈ బడ్జెట్ తో ఊరట లభించింది. ఈ బడ్జెట్ తో ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందో చూడాలి" అని జైరాం రమేశ్ వివరించారు.

## రక్షణ రంగానికి రూ. 6.81 లక్షల కోట్లు..

# గతేడాది కంటే ఎంత పెరిగిందంటే?

మొదటి పేజి తరువాయి

పార్లమెంటులో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో రక్షణ శాఖకు రూ.6,81,210 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. గతేడాది(బడ్జెట్ 2024) రక్షణ రంగ కేటాయింపులు రూ.6,21,940 కోట్లుగా ఉంది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ సారి రక్షణ బడ్జెట్ 9 శాతం పెరగడం విశేషం. బడ్జెట్‌లో మొత్తం రక్షణ మూలధన వ్యయం రూ.1,92,387 కోట్లుగా నిర్ణయించారు. ఇందులో పింఛను కోసం రూ.1,60,795 కోట్లు కలిపి రెవెన్యూ వ్యయం రూ.4,88,822 కోట్లుగా ఉంచారు. మూలధన వ్యయం కింద ఎయిర్‌క్రాఫ్ట్, ఏరో ఇంజన్లకు రూ.48,614 కోట్లు, నావికాదళానికి రూ.24,390 కోట్లు కేటాయించారు. ఇతర పరికరాల కొనుగోలు కోసం రూ.63,099 కోట్లు కేటాయించారు.

గత బడ్జెట్‌లో రక్షణ రంగ కేటాయింపులు ఇలా..

కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగానికి 2023-24 బడ్జెట్‌లో రూ.5.93 లక్షల కోట్లు కేటాయించగా.. 2024-25లో రక్షణ బడ్జెట్ రూ.6.21 లక్షల కోట్లకు పెంచారు. ఫిబ్రవరిలో విడుదల చేసిన మధ్యంతర బడ్జెట్‌లో మొత్తం కేటాయింపుల్లో ఎలాంటి మార్పు లేదు. మధ్యంతర బడ్జెట్‌లో కేవలం రూ.10,000 కోట్లు మాత్రమే మూలధన వ్యయం పెరిగింది.

స్వాతంత్ర్యానంతరం రక్షణ రంగంపై వ్యయం ఎంత పెరిగింది?

స్వాతంత్ర్యం తర్వాత దేశం మొదటి బడ్జెట్‌ను 26 నవంబర్ 1947న %=ఖ% షణ్ముగం చెట్టి సమర్పించారు. ఈ బడ్జెట్ మొత్తం పరిమాణం అంటే మొత్తం వ్యయం ?197.39 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి మాత్రమే కేటాయించారు. స్వతంత్ర భారత తొలి బడ్జెట్‌లో రూ.92.74 కోట్లు అంటే 46% రక్షణ సేవలకు మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు ప్రకటించారు. దీని తర్వాత మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 2013-14 బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.2,03,672 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. 2013-14తో పోలిస్తే గత బడ్జెట్ 2024-25లో మోదీ ప్రభుత్వ రక్షణ బడ్జెట్ కేటాయింపులు రెండింతలు పెరిగాయి.

చైనా బడ్జెట్ మన బడ్జెట్ కంటే ఎక్కువ

రక్షణ వ్యయంపై ఏప్రిల్ 2024లో విడుదల చేసిన స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (%ూఖ్రూ=×%) నివేదిక ప్రకారం 2023లో అత్యధికంగా సైనిక వ్యయం చేస్తున్న టాప్ 10 దేశాలలో భారతదేశం %వి%83.6 బిలియన్ల వ్యయంతో నాల్గవ స్థానంలో ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే.. చైనా 296 బిలియన్ డాలర్ల రక్షణ బడ్జెట్ రెండవ స్థానంలో ఉంది. భారత్ రక్షణ బడ్జెట్ చైనా రక్షణ బడ్జెట్‌లో మూడింట ఒకటో వంత మాత్రమే ఉంది..

# ఘనంగా అరకు ఉత్సవ్.. పాట పాడిన కలెక్టర్ అభిషేక్.. డ్యాన్స్‌తో అదరగొట్టిన మరో ఐఏఎస్ అధికారి!




అమరావతి : అల్లూరి జిల్లాలో పర్యాటక ప్రాంతమైన అరకులో చలి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అరకులోయలో 'చలి ఉత్సవ్-25' శుక్రవారం ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేశ్ కుమార్ ఉత్సవ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో చలి ఉత్సవాలు జరుగుతున్నాయి. గిరిజన ప్రాంతాల ఆహార, వాణిజ్య పంటల ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల్లో 7 రాష్ట్రాల కళాకారులు పాల్గొన్నారు. ఐఏఎస్ అధికారులు పాల్గొని గులాబీ తలపాగా చుట్టుకుని నృత్యం చేశారు. అలాగే ఐఏఎస్ అధికారి అభిషేక్ గొంతు సవరించడం హైలైట్‌గా నిలిచింది. 30 రోజుల్లో ప్రేమించడం ఏలా సినిమాలోని నీలి నీలి ఆకాశం పాట ఆలపించారాయన. మూడు రోజులపాటు నిర్వహించే అరకు ఉత్సవ్‌ను స్థానికులు, పర్యాటకులు ఆస్వాదించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. శని, ఆదివారాల్లో అధిక సంఖ్యలో పర్యాటకులు విచ్చేస్తారని అధికారులు భావిస్తున్నారు.

# దేశ చరిత్రలో తొలిసారిగా రూ.50 లక్షల కోట్లు దాటిన బడ్జెట్...

మొదటి పేజి తరువాయి

కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపుతో 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఉంటుందన్నారు. పండ్లు, కూరగాయల ఉత్పత్తికి నూతన పథకం తీసుకువచ్చినట్లు కేంద్రమంత్రి తెలిపారు.

కేటాయింపులు - ఆదాయం, అప్పులు..!!

కేంద్ర ఆర్థిక మంత్రి 2025- 26 వార్షిక బడ్జెట్ ను ప్రతిపాదించారు. ఈ బడ్జెట్ లో కీలక శాఖలకు గతం కంటే కేటాయింపులు పెరిగాయి. మొత్తం రూ.50,65,345 కోట్లతో బడ్జెట్ ను ప్రతిపాదించారు. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇక, విద్యా - మౌలిక వసతులు, ఇన్ ఫ్రా రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఎన్నికలు జరగనున్న బీహార్ రాష్ట్రానికి అధికంగా వరాలు ప్రకటించారు. బడ్జెట్ లో ఆదాయ - అప్పుల లెక్కలను వెల్లడించారు.

కేటాయింపులు

బడ్జెట్ లో ప్రధాన రంగాలకు కీలక కేటాయింపులు చేసారు. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు, హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు, ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య - పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు.

ఆదాయం ఇలా

ఇక, ఆదాయపన్ను నుంచి 22 శాతం నుంచి ఆదాయం వస్తుందని ఆర్థిక మంత్రి తన బడ్జెట్ లో ఆశాభావం వ్యక్తం చేసారు. అదే విధంగా కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం వస్తుందని.. జీఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం వస్తుందని అంచనాగా వెల్లడించారు. కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం వస్తుందని పేర్కొన్నారు. కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం



అంచనా వేయగా.. పన్నేతర ఆదాయం 9 శాతం..వీటితో పాటుగా అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

ఖర్చుల లెక్క

2025-26 కాలానికి కేంద్ర ఖర్చులను బడ్జెట్ లో వెల్లడించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం మేర ఖర్చు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం ఖర్చు గా ప్రతిపాదించారు. అదే విధంగా కీలక సబ్సిడీలకు 6 శాతం, రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం ఖర్చుగా పేర్కొన్నారు. ఫైనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందని.. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్లకు 4 శాతం మేర ఖర్చు చేస్తున్నట్లు నిర్మలా సీతా రామన్ తన బడ్జెట్ ప్రసంగంలో స్పష్టం చేసారు.

దేశ చరిత్రలో తొలిసారిగా రూ.50 లక్షల కోట్లు దాటిన బడ్జెట్...

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో 8వ పర్యాయం కేంద్ర వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా కేంద్ర బడ్జెట్ రూ.50 లక్షల కోట్ల మార్కును దాటింది. 2025-26 సంవత్సరానికి గాను కేంద్ర వార్షిక బడ్జెట్ రూ.50,65,345 కోట్లు అని నిర్మలా సీతారామన్ పార్లమెంటు వేదికగా ప్రకటించారు. ఈసారి రెవెన్యూ లోటు రూ.5.23 లక్షల కోట్లు కాగా, ద్రవ్య లోటు రూ.15.68 లక్షల కోట్లు. 2025-26లో మూలధన వ్యయం రూ.11.2 లక్షల కోట్లు కాగా... స్థూల పన్ను రాబడి రూ.42.7 లక్షల కోట్లు అని నిర్మల వివరించారు. కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.10.82 లక్షల కోట్లు కాగా, జీఎస్టీ సెస్ వసూళ్లు రూ.1.67 లక్షల కోట్లు, ఎక్సైజ్ పన్ను వసూళ్లు రూ.3.17 లక్షల కోట్లు అని వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మార్కెట్లో రూ.15.82 లక్షల కోట్ల రుణాలు తీసుకోనుంది.

### బడ్జెట్ 2025 సమగ్ర స్వరూపం

రెవెన్యూ వసూళ్లు రూ. 34,20,409 కోట్లు, పన్ను వసూళ్లు రూ. 28,37,409 కోట్లు, పన్నేతర వసూళ్లు రూ. 5,83,000 కోట్లు, మూలధనం వసూళ్లు రూ. 16,44,936 కోట్లు, రుణాల రికవరీ రూ. 29 వేల కోట్లు, ఇతర వసూళ్లు రూ. 47 వేల కోట్లు, అప్పులు, ఇతర వసూళ్లు రూ. 15,68,936 కోట్లు, మొత్తం ఆదాయం రూ. 50,65,345 కోట్లు, మొత్తం వ్యయం రూ. 50,65,345 కోట్లు, రెవెన్యూ ఖాతా రూ. 39,44,255 కోట్లు, వడ్డీ చెల్లింపులు రూ. 12,76,338 కోట్లు, మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు రూ. 4,27,192 కోట్లు, మూలధన ఖాతా రూ. 11,21,090 కోట్లు, వాస్తవ మూలధన వ్యయం రూ. 15,48,282 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 5,23,846 కోట్లు, నికర రెవెన్యూ లోటు రూ. 96,654 కోట్లు, ద్రవ్య లోటు రూ. 15,68,936 కోట్లు, ప్రాథమిక లోటు రూ. 2,92,598 కోట్లు.

బడ్జెట్ కేటాయింపులు ఇలా..

రక్షణ రంగం - రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి - రూ. 2,66,817 కోట్లు, హోం శాఖ - రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగాలు %-% రూ. 1,71,437 కోట్లు, విద్యారంగం - రూ. 1,28,650 కోట్లు, ఆరోగ్య రంగం - రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు

ఐటీ, టెలికాం - రూ. 95,298 కోట్లు, ఇంధన రంగం - రూ. 81,174 కోట్లు, వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు - రూ. 65,553 కోట్లు, సామాజిక, సంక్షేమ రంగం - రూ. 60,052 కోట్లు, శాస్త్ర, సాంకేతిక రంగం - రూ. 55,679 కోట్లు.

# హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

మోటకట్ల గ్రామంలో జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేశారని వైసీపీ నాయకత్వంపై మండిపడ్డారు. అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లామని విచారం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ప్రజలు ఐదేళ్లు నష్టపోయారని, ప్రజల్లోనూ ఆలోచనా విధానం మారాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక, హైదరాబాదులో అడుగడుగునా తన కృషి ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. అప్పుడు హైదరాబాదును అభివృద్ధి చేశాం... ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నడుం బిగించామని అన్నారు. మూడు రాజధానులు అని మూడు ముక్కలాటతో భ్రష్టుపట్టించారని విమర్శించారు. యువతకు సరైన భవిష్యత్ ను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేసే సాఫ్ట్ వేర్ ఇంజినీర్లకు మండలాల పరిధిలో టెక్ టవర్లు నిర్మిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తుండడం శుభసూచకం అని, ఆరు నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ తో ముందుకెళుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యమని తెలిపారు.

# వేతన జీవుల ఖాతాల్లో కోతలు, వాతల్లేవ్.. రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్: బండి సంజయ్

హైదరాబాద్ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రూ.12 లక్షల ఆదాయం వరకు ఇక పన్ను లేదని పేర్కొన్నారు. వేతన జీవుల ఖాతాల్లో ఇక కోతలు, వాతలు ఉండవని, వారి బంగారు భవితకు ప్రణాళికలు మాత్రమే ఉంటాయని తెలిపారు. ఇది కేవలం పద్దు కాదని, ప్రతి భారతీయ కుటుంబంలో సంతోషాల పొద్దు అని పేర్కొన్నారు. మధ్య తరగతి కుటుంబాల్లో చిరునవ్వులు, వేతన జీవుల ముఖాల్లో సంతోషపు వెలుగులు నింపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి భారతీయులందరి తరఫునా కృతజ్ఞతలు అంటూ ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ 2025-26 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, స్వావలంబన, వృద్ధి, శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ కు ఒక రోడ్ మ్యాప్ అని ఆయన మరో ట్వీట్ చేశారు. రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు సాధికారత కల్పించడం నుంచి స్టార్టప్‌లకు ప్రోత్సాహం వరకు, మౌలిక సదుపాయాల కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే దిశగా సాగిందని పేర్కొన్నారు. సాహసోపేతమైన, సమ్మిళిత, భవిష్యత్తుకు బంగారు బాట పరిచేలా ఉన్న బడ్జెట్‌ను రూపొందించినందుకు ప్రధానమంత్రి మోదీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేశ ప్రజలందరి తరపున వారికి ధన్యవాదాలు తెలిపారు.

# మధ్య తరగతి నుంచి పదేళ్లలో రూ.54.18 లక్షల కోట్లు వసూలు చేశారు: ఖర్గే

**పదేళ్లు పన్నులు వసూలు చేసి ఇప్పుడు మినహాయింపు అంటోందని విమర్శ**

**పాపాలు చేశాక భక్తిమార్గంలో నడవాలనుకుంటున్నట్లుగా బీజేపీ తీరు ఉందని మండిపాటు**

**మోదీ ప్రభుత్వం ప్రశంసల కోసం తాపత్రయపడుతోందని ఆగ్రహం**

హైదరాబాద్: కేంద్ర బడ్జెట్ ప్రజలను మోసం చేసే విధంగా ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. గత పదేళ్లలో మధ్యతరగతి ప్రజల నుంచి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు మాత్రం రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. అనేక పాపాలు చేసిన తర్వాత భక్తి మార్గంలో నడవాలనుకుంటున్నట్లుగా బీజేపీ తీరు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఆయన ఎక్స్ వేదికగా బడ్జెట్‌పై స్పందిస్తూ, యావత్ దేశం ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలతో బాధపడుతుంటే మోదీ ప్రభుత్వం మాత్రం కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసించే పనిలో బిజీగా ఉందని విమర్శించారు. పన్ను మినహాయింపుతో సగటున ఏడాదికి రూ.80 వేలు ఆదా చేసుకోవచ్చని బీజేపీ చెబుతోందని, దేశం మొత్తం ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో పోరాడుతుంటే మోదీ ప్రభుత్వం మాత్రం ప్రశంసల కోసం తాపత్రయపడుతోందని అన్నారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువత ప్రస్తావన లేదని, మహిళా సాధికారత లేదని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న దిశగా చర్యలు లేవని ఆయన విమర్శించారు. ప్రైవేటు పెట్టుబడులు పెంచేందుకు ఎలాంటి చర్యలు ప్రకటించలేదని మండిపడ్డారు. ఎగుమతులు, పన్ను శ్లాబుల అంశాలను ప్రస్తావించడం ద్వారా కేంద్రం తమ వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తోందని ఖర్గే అన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఎద్దేవా

ఢిల్లీ: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్-2025పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా ఈ బడ్జెట్ "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది" అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్ ఉందంటూ ట్వీట్ చేశారు. "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొంది. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ, ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తోంది" అని రాహుల్ గాంధీ విమర్శించారు. మరోవైపు ప్రధాని మోదీ బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. దీన్ని దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా పేర్కొన్నారు.

# నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు



ఇంటర్నెట్ వచ్చాక టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఆనాడు ఫైల్స్ మోసుకెళ్లి అమెరికాలో ప్రముఖ కంపెనీల చుట్టూ తిరిగాను. హైటెక్ సిటీ కట్టేందుకు చాలా శ్రమించాను. ఎన్నో సమావేశాలు నిర్వహించాను. హైటెక్ సిటీ చూశాక యువతకు బాగా చదువుకోవాలని ఆశ పుట్టింది. 9 ఏళ్లలో 300 ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చాను. ఆ కాలేజీలను చూసి యువత చదువుకున్నారు. ప్రపంచమంతా మన తెలుగువాళ్లు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. నేడు అమెరికన్స్ తలసరి ఆదాయం 60 వేల డాలర్లు ఉంటే, అక్కడి మన తెలుగు వారి తలసరి ఆదాయం లక్షా 20 వేల డాలర్లుగా ఉంది. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 80 దేశాల్లో తెలుగువారు 53 రోజులు ప్రదర్శన చేశారు. 100 దేశాల్లో మన తెలుగు వారు ఉండటం గర్వ కారణం. ఏపీని వర్క్ ఫ్రమ్ హోమ్ హబ్ గా మారుస్తాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇంటి నుంచి పనిచేసే విధానాన్ని ఒక నినాదంగా ప్రచారం చేశాను. కో వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రమ్ హోమ్ తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుంది. భవిష్యత్ లో గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్నవారికి శిక్షణ అందించి అవకాశాలు కల్పించేందుకు స్పేస్ క్రియేట్ చేస్తాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో స్టార్టప్ కంపెనీలు పెడుతున్నాం. ఐదు ప్రాంతాల్లో టాటా ఇన్నవేషన్ హబ్స్ రాబోతున్నాయి. మీ ఊర్లోనే కూర్చుని పనిచేయవచ్చు. వీటితో పాటు వ్యవసాయ ఆధారిత పనులు చేసుకుంటూ అదనంగా సంపాదించవచ్చు.

### లోకేశ్ ఆలోచనల నుంచే వాట్సాప్ గవర్నెన్స్

యువగళం పాదయాత్ర సమయంలో లోకేశ్ ఆలోచనలు నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్. దీని ద్వారా పౌరులకు 161 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాము. ఏడు నెలల్లో చెప్పిన దానికంటే ఎక్కువ పనులు చేసి ప్రజల రుణం తీర్చుకుంటాను. నా తల్లి కష్టం ఏ ఆడబిడ్డకూ రాకూడదని దీపం పథకం పెట్టి దేశంలోనే మొదటిసారి గ్యాస్ అందించాము. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. త్వరలో ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తాం. కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి రైతు భరోసా కింద రూ. 20 వేలు అందిస్తాం. రూ. 6 కోట్లతో ఈ జిల్లాలో గుంతలు లేని రోడ్లు వేశామంటే మీరు ఎంచుకున్న ప్రభుత్వం ఏం చేసిందో ఈ ఒక్క ఉదాహరణ చాలు.

### సీమ సస్యశ్యామలానికి ఎన్టీఆర్ కారణం

ఓ వైపు ఐటీ మరోవైపు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. రాయలసీమ నేడు ఇలా అయినా ఉందంటే అందుకు ఎన్టీఆర్ కారణం. రాయలసీమలో ప్రాజెక్టులు ప్రారంభించింది ఎన్టీఆర్ అయితే నేను వాటిని ముందుకు తీసుకెళ్లాను. 2014-2019 మధ్య నీటి పారుదల ప్రాజెక్టుల కోసం రూ. 64 వేల కోట్ల వ్యయం చేశాము. గత ప్రభుత్వం నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది. విధ్వంస పాలనపై ప్రశ్నిస్తే నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు. మళ్లీ డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన పరిస్థితి తెచ్చారు. మీకు కులాలు, ప్రాంతాలు, మతాలు వద్దు. ఎవరు మనకు న్యాయం చేశారు, ఎవరు ముందు చూపుతో ఆలోచించారు, ఎవరి వల్ల బాగుపడ్డామో మీరు ఆలోచించగలిగారంటే ఎప్పటికీ ఈ ప్రభుత్వానికే ఓటేస్తారు... అని సీఎం చంద్రబాబు అన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు రియాక్షన్.. ఏమన్నారంటే?



అమరావతి : : 2025 కేంద్ర బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. కేంద్ర బడ్జెట్‌ను తాను స్వాగతిస్తున్నానంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. . బడ్జెట్ ప్రసంగంలో ఏపీ ప్రస్తావన చేయకపోవటం పై కాంగ్రెస్ తో సహా ఇతర పార్టీల నేతలు విమర్శలు చేస్తున్నారు. ఈ సమయంలో కేంద్రం గత ఏడు నెలల కాలంలో ఏపీకి అందించిన సాయం గురించి చర్చ జరుగుతోంది .ప్రజా అనుకూల, ప్రగతిశీల బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో వికసిత భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో మహిళా సంక్షేమం, పేదతరగతి ప్రజలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారని వివరించారు. అలాగే వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి కోసం ఐదు కీలక రంగాలను గుర్తించారని చంద్రబాబు పేర్కొన్నారు.ఆరు కీలక రంగాల్లో రానున్న అయిదేళ్ల కాలంలో అభివృద్ధికి ఈ బడ్జెట్ మార్గదర్శకం చేస్తుందని పేర్కొన్నారు. దేశ శ్రేయస్సు దిశగా ఈ బడ్జెట్ అడుగులు వేసిందని.. దేశాభివృద్ధి కోసం ఇదో సమగ్ర, సమ్మిళిత బ్లూప్రింట్‌గా చంద్రబాబు అభివర్ణించారు. దేశానికి వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు కేంద్ర బడ్జెట్‌లో పన్నుల నుంచి ఉపశమనం కలిగించారని ప్రశంసించారు. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌ను తాను స్వాగతిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు జరగకపోయినా.. ఏపీలోని పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ పోర్టుకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, పోలవరం ప్రాజెక్టు అథారిటీకి రూ. 54 కోట్లు, పోలవరం నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించారు. అలాగే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు, విశాఖపట్నం పోర్టుకు రూ.730 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ఏపీలో ఆరోగ్య వ్యవస్థల బలోపేతం కోసం రూ.162 కోట్లు, రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.240 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టుకు రూ.242.50 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆపరేషన్‌కు రూ.375 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు రూ.186 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఇవి కాక జల్ జీవన్ మిషన్ పొడిగింపు, ఉడాన్ ద్వారా కూడా ఏపీకి మేలు జరుగుతుందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## ఫీజు పోరు" పోస్టర్లు ఆవిష్కరించిన అంబటి మురళీకృష్ణ.



పెదకాకాని (జనం రిపోర్టర్ ):ఈరోజు కాకాని లో మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఫిబ్రవరి 5వ తేదీన తలపెట్టిన ఫీజు పోరు లో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ గార్లకి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసే కార్యక్రమంలో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించిన పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం నాలుగు త్రైమాసికాలుగా బకాయిలు పెట్టిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్,



వసతి దీవెన కింద ఇవ్వాల్సిన ?3900 కోట్లు తక్షణమే విడుదల చేయాలని, ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడమే గాక కాలేజీల నుంచి పంపించి వేస్తున్నారని తక్షణమే ఈ పరిస్థితిని నివారించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేసి పనులకు వెళ్లే దుస్థితి వచ్చిందని ప్రభుత్వం వెంటనే తన వైఖరి మార్చుకుని విద్యార్థులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కావున పొన్నూరు నియోజకవర్గంలోని విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు, నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గోళ్ళ జ్యోతి గారు, ఎంపీపీ శ్రీనివాసరావు గారు, ఎంపీటీసీ సభ్యులు షహనాజ్ గారు, దంతాల శివపార్వతి శ్రీనివాసరావు గారు, సర్పంచ్లు గోళ్ళ స్వరూప రాణి గారు, పిట్టు శివ కృష్ణారెడ్డి గారు, నాగరాజు గారు,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి శ్రీనివాసరావు గారు,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు వినోద్ గారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోసఫ్ గారు, శ్యామ్ గారు, మాజీ మండల అధ్యక్షుడు మురళి కుమార్ రెడ్డి గారు, తాడిబోయిన వేణుగోపాల్ గారు,మాజీ పిఏసిఎస్ అధ్యక్షుడు దయానంద్ గారు, రాంప్రసాద్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిని సన్మానించిన వనపర్తి జిల్లా నాయకులు



వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): సిపిఎం రాష్ట్ర కార్యాలయం మాకినేని బసవపున్నయ్య భవన్ లో సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ ని వనపర్తి సిపిఎం వనపర్తి జిల్లా నాయకులు కలిసి జాన్ వెస్లీ నీ ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పూల మొక్కలు అందజేసి సన్మానం చేశారు. సిపిఎం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో ని అమరచింత గ్రామానికి చెందిన నేటి వనపర్తి జిల్లాకు చెందిన అమరచింత గ్రామానికి చెందిన జాన్ వెస్లీ గారు సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావడం అందరినీ సంతోషపరిచిందని, సిపిఎం శ్రేణులే కాకుండా, సామాజిక నేతలు, సంస్థలు నాయకులను ఆనందపరిచిందని రాబోయే కాలంలో సామాజిక పోరాటాలు, వర్గ పోరాటాలు పెనవేసుకొని ఉద్యమాలు నిర్మిస్తామని జాన్ వెస్లీ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని భవిష్యత్తులో తెలంగాణలో మతసామరస్యం కోసం సెక్యులర్ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మిస్తామని జాన్ వెస్లీ గారు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ లోని మెహబూబ్ నగర్ జిల్లా, వనపర్తి జిల్లా, నాగర్ కర్నూలు జిల్లా, నారాయణపేట జిల్లాలో ,గద్వాల జిల్లాలలో బలమైన ఉద్యమాలు నిర్మించి పార్టీని, ప్రజా సంఘాలు విస్తరింప చేస్తామని జాన్ వెస్లీ తెలిపారు. నేటి వనపర్తి జిల్లాలోని అమరచింత లో విద్యార్థి దశలో వామపక్ష విద్యార్థి ఉద్యమంలో ప్రయాణం ప్రారంభమై 1997లో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిగా 1998లో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశా నని ,నాటి నుండి నేటి వరకు అనేక సామాజిక పోరాటాలు, వర్గ పోరాటాలు నిర్మించా మని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా పని చేశారని అనేక సమరశీల పోరాటాల్లో జాన్ వెస్లీ పాల్గొన్నారు అని సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్టా ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణపేటకు చెందిన టి. సాగర్ ,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ,వెంకట్ రాములు ,పి. జయలక్ష్మి సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్ ,మహబూబ్ బాషా ,ఎం. పరమేశ్వర చారి , సిపిఎం నాయకులు డి కురుమయ్య, బొబ్బిలి నిక్సన్, జి. బాలస్వామి, జి .గట్టయ్య, నందిమల్ల రాములు ,బిసన్న, ఎం. మన్యం, గంధం రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జాతి అహంకార పూరిత వ్యాఖ్యలు మానుకోవాలి

### మాజీ కౌన్సిలర్ డాక్టర్ లావణ్య



అమరచింత (వనపర్తి జిల్లా ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):గిరిజన ఆదివాసి బిడ్డ రాష్ట్రపతి ఈ దేశ అత్యున్నత హోదాలో ఉన్న ద్రౌపతి ముర్ము ను అవహేళ చేస్తూ మాట్లాడడం కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి తగదని మాజీ కౌన్సిలర్ బిజెపి మండల అధ్యక్షురాలు డాక్టర్ మంగ లావణ్య అన్నారు. దేశ మూలవాసులైన గిరిజన జాతికి చెందిన రాష్ట్రపతి పైనఆమె పర్సనాలిటీ కట్టుకున్న బట్టలపై ఎగతాళిగా మాట్లాడుతూ,సోనియా గాంధీ ఆమె కుమారుడు రాహుల్, మాట్లాడడం తగదని, ఇది జాతి అహంకారపూరితమైన వివక్ష చూపడమేనని లావణ్య అన్నారు.కాంగ్రెస్ పార్టీకి సోనియా గాంధీ కుటుంబానికిఈ దేశ మూలవాసుల పైన ఏ విధమైన అభిప్రాయం ఉందో దీనితో తేటతెల్లం అయ్యిందని, పరాయి దేశం నుండి వచ్చి నెహ్రూ కుటుంబాన్ని అడ్డం పెట్టుకొని ఈ దేశ దళిత గిరిజనులను అవమానిస్తే ఊరుకోమని హెచ్చరించారు. రాష్ట్రపతి పైన సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు పక్షంలో దేశవ్యాప్తంగా బిజెపి కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపడతారని ఆమె హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

### పట్టణంలో పల్లకి సేవ నిర్వహించిన పద్మశాలీలు శివ స్వాములు



(జనం రిపోర్టర్ ):అపరిచింత మునిసిపాలిటీ కేంద్రంలోని భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శనివారం పద్మశాలిలు మార్కండేయ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు దేవాలయంలో మార్కండేయనికి అభిషేకాలు నిర్వహించారు. పద్మశాలీలు శివ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం శివ స్వాములు పద్మశాలీలు మార్కండేయని పల్లకి సేవలు శ్రద్ధలతో నిర్వహించారు. భాజా భజంత్రీల మధ్య పల్లకి సేవ అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం మార్కండేయ స్వామి దేవాలయంలో భక్తులకు అమరచింత వాసి ప్రముఖ సినీ నిర్మాత, జరీ చీరల వ్యాపారస్తులు, సామాజిక సేవకులు, మహంకాళి శ్రీనివాసులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి వంశస్థులు మాజీ ఎంపిటిసి మహంకాళి విష్ణు, మహంకాళి ప్రభాకర్, రఘు, ఎల్లప్ప, నాగరాజు శివ స్వాములు పాల్గొన్నారు.

## ప్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఆరిపాక సూరిబాబు





రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో ప్రెస్ కమిటీ గౌరవ అధ్యక్షులు తూపాటి వీర్రాజు, వెంకటేశ్వరరావు అధ్యక్షతన పాత్రికేయులు సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాత్రికేయులు పలు అంశాలపై చర్చించి నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు అందులో భాగంగా మండల ప్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఆరిపాక సూరిబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా ఊటాల ఉదయభాను,సెక్రటరీగా పుట్టా రామరాజు,ట్రెజరర్ గా పోలిన సత్యనారాయణ నియమించారు ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఇరువురు మాట్లాడుతూ పాత్రికేయులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు పాత్రికేయులు వారధులని తెలియజేస్తూ జర్నలిజం వృత్తిని అంకితభావంతో పనిచేయాలని సూచించారు అనంతరం సూరిబాబు మాట్లాడుతూ రాజవొమ్మంగి ప్రెస్ కమిటీ అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు పరోక్షంగా సోషల్ మీడియా ద్వారా శు భాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గొల్లపల్లి బాలరాజు,కూర్మాసుల శివ ప్రసాద్,కృష్ణ,బొడారపు శ్రీనివాస్,నీలాద్రి సతీష్,ఈక శ్రీనివాస్,కారాసు శ్రీనివాస్,దుర్గా ప్రసాద్,పాపాని బద్రి తదితరులు పాల్గొన్నారు

## ప్రవల్లిక సపోర్ట్ సేవలు అభినందనీయం :: రేపల్లె పట్టణ ఎస్ఐ రాజశేఖర్



రేపల్లె (జనం రిపోర్టర్ ): మూడు సంవత్సరములుగా ప్రవల్లిక సపోర్ట్ పేరిట కంచర్ల ప్రవల్లిక చేపడుతున్నటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని రేపల్లె పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ కొనియాడారు. శనివారం బాపట్ల జిల్లా రేపల్లె మండలం ఉప్పూడి గ్రామం దాసరి పాలెం లో న్యాయవాది దోవా రమేష్ రాంజీ అధ్యక్షతన నిర్వహించిన సంస్థ మూడవ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు రాజ్యాంగ హక్కుగా ఉన్నటువంటి కూడు గుడ్డ గూడును పేద ప్రజలకు కల్పిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవసరతలు ఉన్నటువంటి వ్యక్తులు చాలామంది నిరాశ్రయులుగా మిగిలిపోతున్నారని, అటువంటి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు అందించడంలో స్వచ్ఛంద సంస్థలు వారిధి గా పనిచేస్తున్నాయని కొనియాడారు. ప్రవల్లిక సపోర్ట్ వితంతు మహిళలకు వృద్ధులకు నెలసరి సరుకులు అందించడం పేద విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటును అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు మందులు ఇప్పించడం ప్రశంసనీయమన్నారు. నేడు పదుల సంఖ్యలో సేవలు అందించినటువంటి ప్రవల్లిక సపోర్ట్ నెట్వర్క్ భవిష్యత్తులో రేపల్లె ప్రాంతంలో పెద్ద స్థాయిన సేవలు అందించేలా ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో స్తోమత కలిగినటువంటి ప్రతి ఒక్కరూ ఇటువంటి సంస్థలకు తోడ్పాటునందించి మరింత మంది వ్యక్తులకు సేవలు అందించేలా సహాయ సహకారాలు అందించవలసినటువంటి గురుత బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.నెట్వర్క్ ఫౌండర్ కంచర్ల ప్రవల్లిక ఆమె భర్త కర్రా మోహన్ దాసులను అభినందించారు. కేక్ కట్ చేసిన అనంతరం మహిళలకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కంచర్ల ప్రవల్లిక మాట్లాడుతూ పేద విద్యార్థులు మహిళలకు వృద్ధులకు మా వంతుగా సహకారం అందించడానికి తోడ్పడుతున్నటువంటి వివిధ రంగాల ప్రతినిధులకు ధన్యవాదములు తెలియజేశారు. అవసరత ఉన్న ప్రతి ఒక్కరికీ సహాయం చేయడానికి తమ నెట్వర్క్ సంసిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. సభాధ్యక్షులు న్యాయవాది దోవా రమేష్ రాంజీ మాట్లాడుతూ పేదలు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే వ్యక్తులు సంస్థలకు తమ వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా జోజిబాబు బేతపూడి మాజీ సర్పంచ్ వీరయ్య స్థానిక సంఘ కాపరి రత్న ప్రభాకర్ పాస్టర్లు మణి భూషణం వినోద్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ ప్రవల్లిక సపోర్ట్ సేవలు రేపల్లె ప్రాంతంలో మరింతగా విస్తరించాలన్నారు.కార్యక్రమంలో రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు కర్రా బాబురావు నెరుసు వెంకటరావునాయుడు మెడికల్ డిపార్ట్మెంట్ వెంకటేశ్వరరావు కర్ర రవికుమార్ గ్రామ పెద్దలు సంస్థ సభ్యులు పాల్గొన్నారు...

## వృద్ధాప్య పింఛన్లు పంపిణీ

### కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపిడిఓ ఎల్ యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం మండల ఎంపిడిఓ ఎల్ యాదగిరేశ్వరరావు వృద్ధాప్య పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు మండలం మొత్తం 6,315 పింఛన్దారులు ఉన్నారని 2.59 కోట్లు మంజూరు అయిందని ఎంపిడిఓ తెలిపారు సిబ్బంది ఇళ్ళకు వెళ్ళి లబ్ధిదారులకు పించన్లు అందజేయాలని ఆదేశించారు పింఛన్లు పంపిణీలో నిర్లక్ష్యం తగదని తెలియజేశారు

## కేంద్ర బడ్జెట్ మీద సిపిఎం సమీక్ష



రేపల్లె (జనం రిపోర్టర్ ):కేంద్ర బడ్జెట్ లో రాష్టానికి విభజనచట్టంలో అభివృద్ధికి తగ్గిన నిధులులేవు...మరో సారి రాష్టానికి అన్యాయం..దేశంలో పేదరికం, నిరుద్యోగం రూపుమాపటానికి కాకుండ ప్రవేయేటికరణకి బాటలు వేసే బడ్జెట్ అని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్.మణిలాల్ విమర్శలి..రాష్టానికి సంబంధించిన విశాఖ స్టీల్ కి సొంతగనులు ఇచ్చి సేయాల్ విలీనం చేయడానికి ప్రతిపాదించలేదు మరియు ప్రైవేటీకరిచటం లేదు అని ప్రకటన లేదు,దేశంలో నిరుద్యోగం పెద్ద సంఖ్యలో పెరుగుతుంటే నివారణ కోసం బడ్జెట్ లేదు,ఒకపక్క జిఎస్టి పేరుతో ఆహార పదార్థాలు మీద కోడా పన్నులు వసూలు చేస్తూ 36రకాల మందులపై పన్నులు తగ్గించామని చెప్పుకోవటం సిగ్గుచేటు ప్రజలకు ఉచిత వైద్యం,విద్య అందించాల్సినా బాధ్యత నుండి తప్పుకోవటానికి కుట్ర అని,ధన్ ధ్యాన యెజన పేరుతో రైతులకు లబ్ధి చేకూరుస్తాం అని గొప్పగా చెప్పుకున్నప్పటికీ మద్దతు ధర కల్పించడానికి వ్యవసాయంగానే ఆదుకోవటానికి బడ్జెట్ లేదు, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా బడ్జెట్లో ఏమీ లేవు విభజన చట్టంలో నిర్దేశించిన విధంగా నిధులు లేవు కేంద్ర కూటమిలో ఉన్నపటికీ ఆంధ్రరాష్ట్రానికి నిధులు శూన్యం,దేశవ్యాప్తంగా ఇ బడ్జెట్ ప్రైవేటీకరణ,కార్పొరేట్స్ ఉపయోగకరమని ఉపాధి కల్పించడానికి వ్యవసాయ రంగానికి నిరుద్యోగులకు ప్రభుత్వరంగ సంస్థలు కాపాడటానికి నిధులు కేటాయించకుండా ఆర్థికఅభివృద్ధి పురోగతి ఉండదని దేశం ఆర్థికఅభివృద్ధి దశలో ఉంది అని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచెట్టుని,కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పాతపద్ధతిలోనే ఉందని దేశ ఆర్థిక అభివృదికి ఉపయోగపడదని విమర్శించారు...

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో మొండి చెయ్యి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):కేంద్ర ఆర్థిక మంత్రి శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ ఆరోపించారు.గత సంవత్సరం కేటాయించిన 63 వేల కోట్లు మాత్రమే ఉన్నది. ఇంకా అదనంగా పెంచలేదు. మా వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐఏ డబ్ల్యూ యు) తరపున సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయల ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు. అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారు. అందుకని పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలని అనేకసార్లు సూచించాము కానీ ఆ ప్రస్తావనే తేలేదు. అంటే ఈ బడ్జెట్ ద్వారా ఉపాధి హామీ రంగాన్ని ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమైతుంది భవిష్యత్తులో రద్దు చేయబోయే ప్రమాదం కూడా ఉందని అర్థం అవుతున్నది. రైతుల సమస్యల పైన, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా.. రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారు. అయినా ప్రధాని ఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్రనో అర్థమైతుంది. అంతేకాదు నిజామాబాద్ నుంచి హైదరాబాదుకు 2.30గం వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగైదు గంటల సమయం పడుతుంది. అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజలు కొట్లాడుతున్నా.. ఆ ఊసే బడ్జెట్ లో ఎత్తలేదు. మరి బిజెపి ఎంపీ ఏం చేస్తున్నారో ఆయనే ఆత్మ విమర్శ చేసుకోవాలి. మరి ఇది పేదల బడ్జెట్ ఎట్లా అవుతుంది ? అని ప్రధాన మంత్రిని, నిర్మల సీతారామన్ ను ప్రశ్నిస్తున్నాం. ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్ లా ఉంది. విద్యా వైద్యాన్ని విస్మరించారు. బీహార్ కు సంబంధించిన బడ్జెట్ లాగా ఉంది. ఎందుకంటే బీహార్ ఆంధ్రప్రదేశ్ మద్దతోనే నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. కనుక ఈ బడ్జెట్ బిజెపి రాజకీయ ప్రయోజన బడ్జెట్ అని అజయ్ ఆరోపించారు.

## శివరాత్రి ఉత్సవం పై సమీక్ష

రేపల్లె (జనం రిపోర్టర్ ):రాబోవు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అమర్తులూరు మండలం గోవాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జ రారుగు తిరునాళ్ల సందర్భంగా అక్కడ జరుపువలసినటువంటి ఏర్పాట్లపై అందరూ ఉన్నతాధికారులతో శ్రీయుత రెవెన్యూ డివిజన్ అధికారి రేపల్లె వారు సమీక్ష సమావేశం నిర్వహించి ఉన్నారు సదరు సమీక్షలో అందరూ అధికారులు తమ తమ విధులు పట్ల శ్రద్ధగా అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా తెలియజేసి ఉన్నారు అక్కడికి వచ్చే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించి ప్రత్యేకమైన బందోబస్తు ఏర్పాటు చేయవలసిన ఈ సందర్భంగా తెలియజేసి ఉన్నారు

## రోడ్లు మరియు డ్రైనేజీ శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి




కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్ ):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ మిథిల నగర్ మరియు ఆర్ .కే లేఔట్ లోని విష్ణు ప్రియ ఎనక్లేవ్ లో సీసీ రోడ్ మరియు డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర



ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు లినియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారిలిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 12,00,000 రూ మరియు డ్రైనేజీ నిర్మాణానికి 63,00,000 రూ మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి .లాయక్, ఖాజా, అజయ్, హరి కృష్ణ రెడ్డి, సంతోష్, అనిల్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు పృథ్వీరాజ్



పటాన్చెరు జిన్నారం (జనం రిపోర్టర్ ):సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్నటువంటి శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, .యండిఆర్. ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. దేవాలయ అధ్యక్షుడు రఘు, మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి మరియు గ్రామస్తులు సమక్షంలో ఈ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ భక్తుల ఆధ్యాత్మిక శ్రద్ధను ప్రోత్సహించేలా అన్ని మతాల దేవాలయాల అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. గత మూడు తరాలుగా మా కుటుంబం పేదల అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తోంది. ఇళ్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను మా కుటుంబం చేపట్టి ప్రజల సంక్షేమానికి పాటుపడుతోంది. ఇప్పుడు నేనూ మా కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పటాన్‌చెరు పెద్దల సహకారంతో మరింత సమగ్రంగా ముందుకు సాగుతాను. భవిష్యత్తులో ప్రజలు ఆశించే విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని పృథ్వీరాజ్ అన్నారు.

## ప్రవల్లిక సపోర్ట్ సేవలు అభినందనీయం :: రేపల్లె పట్టణ ఎస్ఐ రాజశేఖర్



రేపల్లె (జనం రిపోర్టర్ ): మూడు సంవత్సరములుగా ప్రవల్లిక సపోర్ట్ పేరిట కంచర్ల ప్రవల్లిక చేపడుతున్నటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని రేపల్లె పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ కొనియాడారు. శనివారం బాపట్ల జిల్లా రేపల్లె మండలం ఉప్పూడి గ్రామం దాసరి పాలెం లో న్యాయవాది దోవా రమేష్ రాంజీ అధ్యక్షతన నిర్వహించిన సంస్థ మూడవ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు రాజ్యాంగ హక్కుగా ఉన్నటువంటి కూడు గుడ్డ గూడును పేద ప్రజలకు కల్పిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవసరతలు ఉన్నటువంటి వ్యక్తులు చాలామంది నిరాశ్రయులుగా మిగిలిపోతున్నారని, అటువంటి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు అందించడంలో స్వచ్ఛంద సంస్థలు వారిధి గా పనిచేస్తున్నాయని కొనియాడారు. ప్రవల్లిక సపోర్ట్ వితంతు మహిళలకు వృద్ధులకు నెలసరి సరుకులు అందించడం పేద విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటును అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు మందులు ఇప్పించడం ప్రశంసనీయమన్నారు. నేడు పదుల సంఖ్యలో సేవలు అందించినటువంటి ప్రవల్లిక సపోర్ట్ నెట్వర్క్ భవిష్యత్తులో రేపల్లె ప్రాంతంలో పెద్ద స్థాయిన సేవలు అందించేలా ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో స్తోమత కలిగినటువంటి ప్రతి ఒక్కరూ ఇటువంటి సంస్థలకు తోడ్పాటునందించి మరింత మంది వ్యక్తులకు సేవలు అందించేలా సహాయ సహకారాలు అందించవలసినటువంటి గురుత బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.నెట్వర్క్ ఫౌండర్ కంచర్ల ప్రవల్లిక ఆమె భర్త కర్రా మోహన్ దాసులను అభినందించారు. కేక్ కట్ చేసిన అనంతరం మహిళలకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కంచర్ల ప్రవల్లిక మాట్లాడుతూ పేద విద్యార్థులు మహిళలకు వృద్ధులకు మా వంతుగా సహకారం అందించడానికి తోడ్పడుతున్నటువంటి వివిధ రంగాల ప్రతినిధులకు ధన్యవాదములు తెలియజేశారు. అవసరత ఉన్న ప్రతి ఒక్కరికీ సహాయం చేయడానికి తమ నెట్వర్క్ సంసిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. సభాధ్యక్షులు న్యాయవాది దోవా రమేష్ రాంజీ మాట్లాడుతూ పేదలు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే వ్యక్తులు సంస్థలకు తమ వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా జోజిబాబు బేతపూడి మాజీ సర్పంచ్ వీరయ్య స్థానిక సంఘ కాపరి రత్న ప్రభాకర్ పాస్టర్లు మణి భూషణం వినోద్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ ప్రవల్లిక సపోర్ట్ సేవలు రేపల్లె ప్రాంతంలో మరింతగా విస్తరించాలన్నారు.కార్యక్రమంలో రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు కర్రా బాబురావు నెరుసు వెంకటరావునాయుడు మెడికల్ డిపార్ట్మెంట్ వెంకటేశ్వరరావు కర్ర రవికుమార్ గ్రామ పెద్దలు సంస్థ సభ్యులు పాల్గొన్నారు...

## కేంద్ర బడ్జెట్ మీద సిపిఎం సమీక్ష



రేపల్లె (జనం రిపోర్టర్ ):కేంద్ర బడ్జెట్ లో రాష్టానికి విభజనచట్టంలో అభివృద్ధికి తగ్గిన నిధులులేవు...మరో సారి రాష్టానికి అన్యాయం..దేశంలో పేదరికం, నిరుద్యోగం రూపుమాపటానికి కాకుండ ప్రవేయేటికరణకి బాటలు వేసే బడ్జెట్ అని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సీహెచ్.మణిలాల్ విమర్శలి..రాష్టానికి సంబంధించిన విశాఖ స్టీల్ కి సొంతగనులు ఇచ్చి సేయాల్ విలీనం చేయడానికి ప్రతిపాదించలేదు మరియు ప్రైవేటీకరిచటం లేదు అని ప్రకటన లేదు,దేశంలో నిరుద్యోగం పెద్ద సంఖ్యలో పెరుగుతుంటే నివారణ కోసం బడ్జెట్ లేదు,ఒకపక్క జీఎస్టి పేరుతో ఆహార పదార్థాలు మీద కోడా పన్నులు వసూలు చేస్తూ 36రకాల మందులపై పన్నులు తగ్గించామని చెప్పుకోవటం సిగ్గుచేటు ప్రజలకు ఉచిత వైద్యం,విద్య అందించాల్సినా బాధ్యత నుండి తప్పుకోవటానికి కుట్ర అని,ధన్ ధ్యాన యెజన పేరుతో రైతులకు లబ్ధి చేకూరుస్తాం అని గొప్పగా చెప్పుకున్నప్పటికీ మద్దతు ధర కల్పించడానికి వ్యవసాయంగానే ఆదుకోవటానికి బడ్జెట్ లేదు, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా బడ్జెట్లో ఏమీ లేవు విభజన చట్టంలో నిర్దేశించిన విధంగా నిధులు లేవు కేంద్ర కూటమిలో ఉన్నపటికీ ఆంధ్రరాష్ట్రానికి నిధులు శూన్యం,దేశవ్యాప్తంగా ఇ బడ్జెట్ ప్రైవేటీకరణ,కార్పొరేట్స్ ఉపయోగకరమని ఉపాధి కల్పించడానికి వ్యవసాయ రంగానికి నిరుద్యోగులకు ప్రభుత్వరంగ సంస్థలు కాపాడటానికి నిధులు కేటాయించకుండా ఆర్థికఅభివృద్ధి పురోగతి ఉండదని దేశం ఆర్థికఅభివృద్ధి దశలో ఉంది అని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచెట్టుని,కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పాతపద్ధతిలోనే ఉందని దేశ ఆర్థిక అబివృదికి ఉపయోగపడదని విమర్శించారు...

## శివరాత్రి ఉత్సవం పై సమీక్ష





రేపల్లె (జనం రిపోర్టర్ ):రాబోవు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అమర్తులూరు మండలం గోవాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జ రారుగు తిరునాళ్ల సందర్భంగా అక్కడ జరుపువలసినటువంటి ఏర్పాట్లపై అందరూ ఉన్నతాధికారులతో శ్రీయుత రెవెన్యూ డివిజన్ అధికారి రేపల్లె వారు సమీక్ష సమావేశం నిర్వహించి ఉన్నారు సదరు సమీక్షలో అందరూ అధికారులు తమ తమ విధులు పట్ల శ్రద్ధగా అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా తెలియజేసి ఉన్నారు అక్కడికి వచ్చే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించి ప్రత్యేకమైన బందోబస్తు ఏర్పాటు చేయవలసిన ఈ సందర్భంగా తెలియజేసి ఉన్నారు

# పెదకాకానిలో ట్రాఫిక్ సమస్య పట్టించుకోని పోలీసు అధికారులు









పెదకాకాని (జనం రిపోర్టర్ ):పెదకాకాని కూడలిలో ట్రాఫిక్ సమస్య రోడ్లు విస్తరించిన నిత్యం ట్రాఫిక్ సమస్య పట్టించుకోని పోలీసు అధికారులు పంచాయతీ అధికారులు ఉదయం పూట రద్దీగా కాలేజీ బస్సులు విద్యార్థులు ఉద్యోగస్తులు నిరంతరం ప్రయాణం చేస్తూ ఉంటారు ఉదయం 10 గంటల లోపు అలాగే ఉద్యోగాలకు వెళ్లేవారు వాహనదారులు పనులుకెళ్లేవారు నిత్యం రద్దీగా ఉండే ప్రాంతమైనటువంటి పెదకాకాని సెంటర్లో అనేకమైన ఆటోలు నడిరోడ్డు పైన బైకులు పార్కింగ్ ప్లేస్ లేక వాటిని నియంత్రించే పోలీసులు లేక అగచాట్లు పడుతున్న పెదకాకాని చుట్టుపక్కల గ్రామ ప్రజలు మండలం నలుమూలను నుండి వస్తున్నటువంటి ప్రజలు నిరంతరం ప్రయాణం చేస్తున్నటువంటి ప్రజలు కు ట్రాఫిక్ పెద్ద సమస్యగా మారింది ఓ పక్కన వ్యాపారులు వారి వ్యాపారం చేస్తున్నటువంటి షాపులు ముందే పార్కింగ్ వందల బండ్లు బైకులు గాని ఆటోలు అగుతున్న నియంత్రించడంలో విఫలమవుతున్న వ్యాపారస్తులు పట్టించుకోని పోలీసులు నిత్యం సాయంత్రం వేళలో బయటికి రావాలంటేనే భయపడుతున్న మహిళలు ఎక్కడ ఎలాంటి యాక్సిడెంట్స్ అవుతాయని ఆందోళనకు గురవుతున్న ప్రజలు పెదకాకాని కూడలిలో ఒక పక్కన వెనిగండ్ల ఒక పక్కన పాతూరు నంబూరు వైపు వెళ్ళటానికి వాహన దారులు నిత్యం వాహనదారులతో రోడ్డు నిడి పోతుంది రోడ్డు పక్కనే పార్కింగ్ పెట్టేసి వెళ్ళిపోతున్నటువంటి వాహనదారులకి ఎలాంటి చలానాలు పోలీసులు వేయకపోవడం నిరంతరం సెంటర్లో రద్ది ఏకువ కావడంతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు టిఫిన్ బళ్ళు బిర్యానీ పాయింట్స్ పాలకేంద్రం ఇలాంటి వ్యాపారాలు చేసుకుంటున్నా వారికి స్థలం స్థలం లేక రోడ్లపైనే వాహనాలను ఆపి ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్న ఒకపక్క ఆందోళనకరంగా వాహనాలు నియంత్రణ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలతో సోమవారం రోజు తోట ఆదివారం రోజు దర్గా శుక్రవారం రోజు శివాలయానికి జిల్లా నలుమూలల నుంచి రాష్ట్రం నుంచి అనేకమంది ప్రజలు వస్తూపోతూ ఉంటారు ఎలాంటి సమయంలో వాహనాదారులు కు ఏ చిన్నపాటి సమస్య వచ్చిన కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ ఆగే పరిస్థితి ఉంటుంది అటు స్కూళ్లకు వెళ్లే విద్యార్థులకు కాలేజీ చదువుతున్నటువంటి యువతీ యువకులకు మరియు ఉద్యోగస్తులకు వివిధ పనులు చేసుకుంటున్నా వారికి నిత్యం పెద్ద సమస్యగా ఈ ట్రాఫిక్ సమస్య ఉదయం సాయంత్రం పెద్ద సమస్యగా సమయానికి ఇల్లు చేరుకోలేక ఆఫీసులకు వెళ్లలేక కాలేజీలకు లేట్ అవుతుందని ఆందోళన గురవుతున్నారు ఇలాంటి పరిస్థితులు కొనసాగుతుందని ప్రజలు దీనిపైన పోలీస్ అధికారులు కానీ పంచాయతీ అధికారులు వారు కూడా వ్యాపారస్తుల్ని నియంత్రించేలాగా పోలీసు వారు వాహనదారులపై తగు చర్యలు తీసుకోవాలని పెదకాకాని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

పెద్దకాకాని సెంటర్లోని ఇరువైపులా ట్రాఫిక్ సమస్యతో ప్రజలు చాలా ఇబ్బందులతో సతమతమవుతున్నరు స్కూలు పిల్లలు, సామాన్య ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు పెదకాకాని సెంటర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు రోడ్లు ఇరుకువడం అవ్వడం వలన పెదకాకాని సెంటర్ లో బిర్యాని హోటల్. టిఫిన్ సెంటర్స్ ఉండడం వలన నిత్యం రద్దీగా తయారయ్యి రోడ్లు లో యాక్సిడెంట్ అయి ప్రాణాలు కోల్పోతున్నారు ఈ సమస్యకి పరిష్కారం చూపాలని కోరుకుంటూనుకాటం వెంకట్రావు పెదకాకని గ్రామం

పెద్దకాకాని సెంటర్లోని ఇరువైపులా ట్రాఫిక్ సమస్యతో ప్రజలు చాలా ఇబ్బందులతో సతమతమవుతున్నరు స్కూలు పిల్లలు, సామాన్య ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు పెదకాకాని సెంటర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు రోడ్లు ఇరుకువడం అవ్వడం వలన పెదకాకాని సెంటర్ లో బిర్యాని హోటల్. టిఫిన్ సెంటర్స్ ఉండడం వలన నిత్యం రద్దీగా తయారయ్యి రోడ్లు లో యాక్సిడెంట్ అయి ప్రాణాలు కోల్పోతున్నారు ఈ సమస్యకి పరిష్కారం చూపాలని కోరుకుంటూనుకాటం వెంకట్రావు పెదకాకని గ్రామం

## డాక్టర్ రూత్ రాణి ని సన్మానించిన వైసీపీ శ్రేణులు.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన పొన్నూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్ రాణీ నీ శనివారం ఆమె కార్యాలయంలో పొన్నూరు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ చింతలపూడి మురళీకృష్ణ, 16వ వార్డు మాజీ కౌన్సిలర్ విజయ్ బాబు, షేక్ మౌలాలి మణి కలిసి ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజాసేవ చేయాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అభినందనలు తెలిపిన వైఎస్ఆర్సిపి శ్రేణులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి రాష్ట్రానికి అన్యాయం చేసింది దిలీప్



పొన్నూరు (జనం రిపోర్టర్ ):ప్రత్యేకహొదా, విభజన హామీలు, పోలవరానికి నిధుల కేటాయింపులో రాష్ట్రానికి వరుసగా పదకొండవసారి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేసిందని పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిలీప్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర యూనియన్ బడ్జెట్ ప్రవేశపెట్టగా రాష్ట్రానికి నిధులు కేటాయింపులో జరిగిన అన్యాయంపై దిలీప్ మాట్లాడుతూ రాష్ట్రానికి నిధులు కేటాయింపజేయటంలో కూటమి నాయకులు ఘోరంగా విఫలమయ్యారని మన ఎంపీలు మోదీ ని ఆకట్టుకునే ప్రయత్నంలో పెడుతున్న శ్రద్ధ రాష్ట్ర ప్రయోజనాలపై పెట్టకపోవడం దురదృష్టకరమన్నారు. నాయకులు ప్రకటనలకే పరిమితమైతే రాష్ట్ర మనుగడ ప్రశ్నర్ధకం అవుతుందని నిధుల కేటాయింపులో బిజెపి వ్యవహరిస్తున్న ద్వంద్వ వైఖరి రాష్ట్ర భవిష్యత్తును అంధకారమయం చేస్తుందన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల వరద పారించిందని, మరోసారి కాంగ్రెస్ వస్తేనే రాష్ట్రానికి మంచిరోజులు వస్తాయని పేర్కొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకుల సహకారంతో నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి(జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు చేదోడు అందేలా మేము సైతం అనే కార్యక్రమం ప్రారంభించారు మేము సైతం అనే కార్యక్రమంలో ఫుడ్ కలెక్షన్ మరియు బట్టలు పంపిణీ చేస్తూ వస్తున్నారు. ఈ ఫుడ్ కలెక్షన్ లో భాగంగా పొదిలికి చెందిన శ్రీ వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు మిగిలితేనే కాదు ప్రతి శనివారం స్వయంగా మేమే వండిఇస్తామని ఫౌండర్ కి మాట ఇవ్వడం జరిగింది ప్రతి శనివారం లాగానే ఈరోజు కూడా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి మంచి భోజనాన్ని అందజేయడం జరిగింది ఈ భోజనాన్ని ఫౌండర్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఆంజనేయులు మరియు రాధ చేతుల మీదుగా పొదిలి కాలేజీలోని శ్రీపతి నగర్ లో నివసిస్తున్న అనేకమంది నిరుపేదలకు పంపిణీ ఇవ్వడం జరిగింది. ఈ భోజనం అందుకున్న నిరుపేదలు భోజనం అందించిన వారు చల్లంగా ఉండాలని దీవించడం జరిగింది. దీని సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ మిగతావారు కూడా మీ వంతు సహాయంగా నెలకు ఒక్కసారైనా నిరుపేదలకు యాచకులకు భోజనం వసతి కల్పించాలని అన్నం పరబ్రహ్మ స్వరూపం కనుక మీరు పెట్టే ప్రతి మెతుకు దేవునికి చెందుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు మరియు రాధా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎన్ సి సి విద్యార్థులకు డ్రిల్ సామర్థ్య పరీక్షలు



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం నేషనల్ కేడేట్స్ కార్ప్స్ ఆర్మీ వింగ్ కు సంబంధించిన ఎన్ సి సి బ్యాచ్ 47 మందికి డ్రిల్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వి గోపాలకృష్ణ ఎన్ సి సి ఉపాధ్యాయులు హెచ్ శివ కృష్ణ తెలిపారు ఈ సామర్థ్య డ్రిల్ పరీక్షలు లెఫ్టినెంట్ ఎం అనిల్ కుమార్, జేశ్విర్ సింగ్,గంగాధర్,ఎ న్ ఒ సి హెచ్.శివకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ

ఈ సామర్థ్య డ్రిల్ పరీక్షల్లో విద్యార్థులు అందరూ పాస్ అవ్వాలని ఆకాంక్షించారు

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు మరింత చేరువలో



ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో వివిఎంఆర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతా దారుల సేవా కేంద్రం సి.యస్.పి. రమాప్రభ ఆధ్వర్యంలో రైతులు, ఎస్ బి ఐ ఖాతాదారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యల్ హెచ్ ఓ మేనేజర్ లు సురేష్, ఎలీషా రాయుడు,లుహాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఖాతాదారులతో పలు అంశాలపై చర్చించారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కస్టమర్లకు సేవలు మరింత




సులభతరం చేసే విధంగా అడుగులు వేస్తోందని తెలిపారు 44 రకాల సేవలను ఆన్లైన్ ద్వారా ప్రతి వినియోగదారుడు ఉపయోగించుకునే విధంగా ఉందని తెలిపారు రైతుల రుణాలు తో పాటు అన్ని రకాల లోన్లు తదితర లావాదేవీ అంశాలు తెలుసుకొనుటకు 1800 1234 అనే నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ఖాతాదారులతో తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు మైరాల కనకారావు, తోట వెంకటేశ్వరరావు, తోట దుర్గారావు,తోట గంగాధర్,బీశెట్టి ప్రసాద్, బుద్ధ లోవబాబు,రాయి బాబ్జి,చిలకమర్తి సుబ్రహ్మణ్యం, పలువురు రైతులు యస్ బి ఐ ఖాతాదారులు పాల్గొన్నారు...

## పాఠశాల ప్లేట్లు అందించిన కొత్తపేట బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది



(జనం రిపోర్టర్ ):ఈ రోజున మండల ప్రాథమిక పాఠశాల కొత్తపేట కు బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తపేటశాఖ వారు ప్రోగ్రామ్ లో భాగంగా కొత్తపేట పాఠశాల మరియు అంగనవాడి కేంద్రానికి 100 , ఆట వస్తువులు మరియు చార్ట్స్





ఇవ్వడం జరిగింది బ్యాంకు మేనేజర్ శ్రీ నాగేశ్వరరావు గారు అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్ గారు, అనిల్ గార్లు కొత్తపేట పాఠశాల విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ శ్రీనివాస్ గారు , శ్రీ తిరుపతి గారు, శ్రీమతి శైలజ మేడంగారు, శ్రీమతి యాదలక్ష్మి మేడం గారు,శ్రీ జగన్నాథ రావు గారు మరియు అంగన్వాడి టీచర్ రమ మేడం గారు పాల్గొన్నారు. సందర్భంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు

## ఫారెన్ స్ట్రీట్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం....
## నేరాల నియంత్రణ కు సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలి.....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 01. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి, పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఫారెన్ స్ట్రీట్ లో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అదేశాల మేరకు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడమైనది. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా 01- సీఐ, 04-ఎస్ఐ లు, 10-ఏఎస్ఐ లు, 30- మంది కానిస్టేబుళ్లు , 08- స్పెషల్ పార్టీ సిబ్బంది తో కాలనీ లో ఇండ్లలో తనిఖీలు నిర్వహించి, సరైన ధ్రువపత్రాలు లేని 50-బైక్ లు, 06-ఆటో లు, -04 కార్ కు మొత్తం 60 వాహనాలు సిజ్ చేయడం జరిగింది. కాలనీ వాసులతో సీఐ మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.... ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని,లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని



ధ్రువ త్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా కఠిన చర్యలు తీసికోవడం జరుగుతుంది అని తెలిపారు.

# దేశ ప్రగతికి అనుగుణంగా కేంద్ర బడ్జెట్

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా బీజేపీ సీనియర్ నేత కొల్లా శ్రీనివాస్



ఏలేశ్వరం(జనం రిపోర్టర్ ):పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్, పేద ప్రజలకు అనుకూలంగా, భారత దేశ అభివృద్ధి కి దిక్సూచి లా వుందని , గ్యాన్ ఆధారంగా 2047 నాటికి భారత్ ను ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలపాలని, పేదలు,యువత, అన్నదాత, నారీశక్తి కి చేయూతనిచ్చే విధంగా ఆశాజనకంగా వుందని బీజేపీ సీనియర్ నాయకులు కొల్లా శ్రీనివాస్ అన్నారు. ప్రధాని మోదీ సారథ్యంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి, 7 నెలల్లో అన్ని రాష్ట్రాల సమన్వయంతో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, 12 లక్షల లోపు ఆదాయం వున్న వారిని,వ్యక్తిగత ఆదాయపన్ను నుండి మినహాయించినట్లు,దేశ ప్రగతికి అనుగుణంగా బడ్జెట్ వుందని ఈ సందర్భంగా శ్రీనివాస్ కొనియాడారు.

# అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ -11 విజయవంతం....

### కమీషనరేట్ లో 88 మంది బాలలకు విముక్తి....
### -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్.....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 01.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన, వదిలివేయబ డిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం గా ముగిసిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ, నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి, విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో కమీషనరేట్ పరిదిలో 88 మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-11, బాలికలు - 03 మొత్తం మంది - 14, 02, కేసులు నమోదు చేసి 04 బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగినది. మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-55, బాలికలు - 19 మొత్తం మంది-74 మంది, 01 కేసు నమోదు చేసి 02 బాలకార్మికులని బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్ములన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి, డైల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.





# అన్న సంతర్పణ కార్యక్రమంలో అంబటి.

పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామంలో శనివారం శ్రీ పెద్దేటి అమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్త అంబటి మురళీమోహన్ ప్రత్యేక పూజలు చేశారు. పూజ కార్యక్రమంలో అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కందులు కొనుగోలు కేంద్రాన్ని పీఏసీ గోడౌన్ ను ప్రారంభించి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి



మడకశిర (జనం రిపోర్టర్ ): మండలం,ఆర్.అనంతపురంలో నిర్మించిన కందుల కొనుగోలు కేంద్రాన్ని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. రైతులు పండించే కందులను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన



ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆరా తీశారు రైతులకు ఉపయోగకరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు అనంతరం గోడౌన్ లో పర్యటించి పరిశీలించారు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఏలేరు జలాశయంలోకి 1,38,600 చేప పిల్లల విడుదల :



ఏలేశ్వరం(జనం రిపోర్టర్ ):ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా ఏలేశ్వరం మండలం, జడ్డంగి అన్నవరం గ్రామం వద్ద, ఏలేరు జలాశయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో సుమారు 1,38,600 కట్ల,రోహు, మృగాలా వంటి మేలు జాతి నాణ్యమైన చేప పిల్లలను ఎస్సీ, ఎస్టీలకు 60% సబ్సిడీతోను,బీసీలకు 40 శాతం సబ్సిడీతోను మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి కె కరుణాకరరావు చేప పిల్లలను విడుదల చేసిస్ మాట్లాడుతూ



రిజర్వాయరులో మత్స్య సంపదను పెంచుట ద్వారా లైసెన్సుడ్ మత్స్యకారులకు ప్రయోజనకరంగా ఉంటూ వారి జీవన ప్రమాణాలు పెంచుకొనుటకు తోడ్పడుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మత్స్యకారులకు ఎన్ఎఫ్డిపి గుర్తింపు ప్రొవిజనల్ ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి కె.వి సూర్యనారాయణ మాట్లాడుతూ, మత్స్యశాఖ తరపున అందించే అన్ని పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ముందంజ వేయాలని,అభివృద్ధి పథంలో నడవాలని మత్స్యకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎఫ్ డి ఓ ఆర్ నూకరాజు,మత్స్య శాఖ ఇన్స్పెక్టర్ బి రాజేంద్రరావు,ఫీల్డ్ మాన్ కె సురేష్,గ్రామ మత్స్య సహాయకులు వి. శ్రీనుబాబు,జె అచ్చిరాజు,జె సునీత,ఎం మౌనిక,మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మరియు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ధరఖాస్తు ద్వారా , ఏ రూపంలో ఫిర్యాదు వచ్చినా జాప్యం చేయకుండా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలి....

### రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ఎన్.వెంకట స్వామి....





రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 01. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ ఎన్ . వెంకట స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం పారిశుధ్య విభాగం అధికారులు , సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ ద్వారా , ఆన్ లైన్ లో , ఫోన్ ద్వారా , పౌర సేవా కేంద్రం లో ధరఖాస్తు ద్వారా , ఏ రూపంలో ఫిర్యాదు వచ్చినా జాప్యం చేయకుండా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. మల్కాపూర్ లోని పశువధ శాల ను ఉపయోగం లోకి తీసుకురావాలని అన్నారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ పటిష్టంగా జరగడంతో పాటు సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ , కంపోస్ట్ యార్డ్ , డి ఆర్ సి సి సెంటర్ లకు తరలించాలని అన్నారు. ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు నాగ భూషణం , సునీల్ రాథోడ్ , సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలోని కమ్మెట గ్రామానికి చెందినటువంటి గొల్లగూడ యాదయ్య తండ్రి హనుమయ్య వయసు 50 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతోబాధపడుతున్నారు. వైద్యం కోసం తన యావదాస్తిని తాకట్టు పెట్టి చూయించుకున్న పూర్తిగా కోలుకోలేకపోవడంతో దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. సొంత ఇల్లు కూడా లేని పరిస్థితి పూర్తి వివరాల్లోకి వెళితే కమ్మెట గ్రామానికి చెందినటువంటి గొల్లగూడ యాదయ్య 2023 మార్చ్ 19వ తేదీన హిమాయత్ నగర్ నుండి కమ్మెట కు బైక్ పై వస్తుండగా యాక్సిడెంట్ జరిగింది. యాక్సిడెంట్ జరిగిన వెంటనే స్థానికులు అతడిని హాస్పిటల్ కి తరలించగా కోమాలోకి వెళ్లినట్టు, బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయినట్టు డాక్టర్లు తెలిపారు. జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్లో బ్రెయిన్ సర్జరీ చేయడం జరిగింది. కుడి చేయి కుడికాలు పక్షవాతానికి గురి కావడం తో తీవ్ర మనోవేదన కు గురయ్యారు. హాస్పిటల్ ఖర్చులకై వైద్యం కొరకు తనకు ఉన్న అరఎరం పొలం పూర్తిగా అమ్మి ట్రీట్మెంట్ తీసుకున్నారు. దాదాపు నాలుగు నెలలపాటు హాస్పిటల్లో గడిపి ఇంటికి చేరుకొని ఫిజియోథెరపీ చేయించుకుంటున్నారు. తాను మాట్లాడలేరు,తన పని తాను చేసుకోలేడు, ఇలా గత రెండు సంవత్సరాలుగా నరకయాతన అనుభవిస్తున్నారు. కుటుంబం గడవడమే కష్టంగా మారి ఏదైనా పని చేసుకుందామని తన భార్య అనుకున్న తన భార్య కు నాలుగు ఆపరేషన్స్ కావడం వల్ల తనకు ఆరోగ్యం సహకరించడం లేదు ఒకవైపు భర్త మంచాన పడటం తో కుటుంబ భారం ఇబ్బంది గా మారి తన బిడ్డల చదువు ఆగమై అన్ని తానే చూసుకుంటుంది..ఎలాగైనా దాతలు ఆర్థిక సహాయం చేసి తన భర్త ప్రాణాలు కాపడాలని కోరుతున్నారు.

Account details A/C no- 141512010001553IFSC CODE - UBIN0814156BRANCH- CHEVELLABANK NAME - UNION BANK OF INDIA +91 93905 62808

## తహసిల్దార్ పదవి విరమణ సభలో ఎంపీపీ గొల్లపల్లి

## మండలానికి తహశీల్దార్ వెంకటేశ్వరరావు చేసిన సేవలు ఎనలేనివి



ఏలేశ్వరం(జనం రిపోర్టర్ ):తహశీల్దార్ ఆర్.వి.వెంకటేశ్వరరావు ఏలేశ్వరం మండలానికి చేసిన సేవలు ఎనలేనివని ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి కొనియాడారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం తహశీల్దార్ ఆర్.వి.వెంకటేశ్వరరావు పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, వైస్ ఎంపిపి చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావులు హాజరయ్యి తహశీల్దార్ కు శాలువాలతో ఘనంగా సత్కరించి, పదవి విరమణ శుభాకాంక్షలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి గొల్లపల్లి మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఎంతో పని వత్తిడితో విధులు నిర్వహించి, ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని ,అయన చేసిన సేవలు ఎంతో ఘనసీయమని, అయన కు మరియు అయన కుటుంబ సభ్యులకు భగవంతుడు అయురారోగ్యాలు ప్రసాదించాలని, అయన పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.విజయ్ బాబు, ఎంపిటీసీ కొప్పుల బాబ్జి, రెవిన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గజ్జల స్వామి కుటుంబాన్ని పరామర్శించిన

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్..



పెగడపల్లి, (జనం రిపోర్టర్ ):పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గజ్జల స్వామి కుటుంబాన్ని ఇరుగురాల భూమేశ్వర్ పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....విప్లవ ఉద్యమంలో పనిచేసిన వామపక్ష భావజాలం కలిగినటువంటి తన నమ్మిన సిద్ధాంతం కోసం పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ జడ్పీటీసీ గజ్జల వసంత మరణం చాలా బాధాకరం.ఆమె మృతి పేద ప్రజలకు తీరని లోటు. దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పోరాడినటువంటి వ్యక్తి. ఆమె త్యాగాలు వెలకట్టలేనివి.ఆమె మృతి పట్ల ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్.డి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్. డి హెచ్ పి ఎస్ మండల కన్వీనర్ బొమ్మన పురుషోత్తం, మాజీ ఎంపీటీసీ ఆత్మకూరి చందు, జుట్టు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల డప్పుల మహా ప్రదర్శనతో ప్రభుత్వం దిగి రావాలి

### కొలెపాక వెంకట్ మాదిగ

### లక్షల డప్పులు,వేల గొంతుకలను జయప్రదం చేయండి

### డప్పు రామస్వామి

### జగద్గిరిగుట్టలో ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన

### పి గణేష్ ఎం జె ఎఫ్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు



కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్ ): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 7లో ఎల్బీ స్టేడియం వద్ద జరిగే లక్ష డప్పులు.. వేల గొంతుకల ప్రదర్శన లో మాదిగలు.. వర్గీకరణకు అనుకూలంగా ఉన్న యావత్ ప్రజానీకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేలా దిగ్విజయం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్.. ఎం జె ఎఫ్ నాయకులు కొలెపాక వెంకట్ మాదిగ ప్రదర్శనకు తరలి వెళ్లేందుకు తన వంతుగా 10 డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయమైన ఎస్సీ వర్గీకరణపై 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ ను కొంతమంది వర్గీకరణ వ్యతిరేక శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఈనెల 7న నగరంలో జరిగే మహా పదర్శనకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. అంతకు ముందు భారీగా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం డప్పు రామస్వామి, ఎం జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జాతీయ నాయకులు ముక్కర్ల లాలయ్య, కొలెపాక వెంకట్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ , జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పి. గణేష్, నాగేశ్వర్ రావు, శ్రీశైలం, రాగల ఆనంద్, డి. రమేష్, రవీందర్, స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు దేశపాక లింగయ్య, బి. యాదగిరి,అల్వాల భాస్కర్, డి. మల్లేష్, అనిల్ చెవిటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేల కేంద్ర బడ్జెట్

## పోలవరం, విశాఖ స్టీల్, విమానాశ్రయాలకు పెద్దపీట

## కేంద్ర బడ్జెట్లోలో ఏపికి సముచిత స్థానం



రేపల్లె (జనం రిపోర్టర్ ):ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ లో ఏపికి కేటాయింపులు జరిగాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ , విశాఖ స్టీల్ ప్లాంట్ కు కొత్త ఊపిరి నిచ్చేలా నిధులు కేటాయించడం పట్ల ప్రధాని%అ% నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి, నేచురల్ ఫార్మింగ్ కు, పోర్టుల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడం శుభసూచకం అన్నారు. గత ఐదేళ్ల అరాచక పాలనలో అన్ని రంగాల్లో నిర్వీర్యం అయిపోయిన రాష్ట్రాన్ని ఆదుకునేలా బడ్జెట్ లో నిధులు మంజూరు చేశారని మంత్రి పేర్కొన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేలా, రైతులకు వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు అన్ని రంగాల్లో అనుకూలంగా బడ్జెట్ ఉందని ఇది సామాన్య ప్రజల బడ్జెట్ అని అభివర్ణించారు. మెడిసిన్ మీద పన్నులు మినహాయించడం, ఇతర రంగాలకు కేటాయించడం దేశంలోని వంద జిల్లాల్లో వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. అన్ని శాఖలలోనూ సంస్కరణలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రూ.12 లక్షల రూపాయల సంపాదన ఉన్నవారికి ట్యాక్స్ నుంచి మినహాయించడం అభినందనీయమన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని ఐదు లక్షల రూపాయలకు పెంచడం కూడా మంచి పరిణామం అన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్రానికి అదనంగా మరో ఏడు విమానాశ్రయాలు రానున్నాయని చెప్పారు. ప్రధాని వికసత్ భరత్ కు ఈ బడ్జెట్ లో మంచి అవకాశం ఉందని తెలిపారు.

## నారాయణపూర్ లో 2.43 కోట్లతో నూతన

### 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభపతి గద్దం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):వికారాబాద్ మండలం నారాయన్ పూర్ లో రూ. 2.43 కోట్లతో నూతన 33/11 సబ్ స్టేషన్, వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో రూ. 3.13 కోట్ల అంచనా విలువతో నూతన 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం రూ. 3.52 కోట్లతో వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన టీజీఎస్ పిడిసిఎల్సంస్థ ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ .పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీవోవాసు చంద్ర, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది.

## విజ్ఞాన్‌లో వైభవంగా ముగిసిన బాల మహెూత్సవ్-2కే25.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):విద్యార్థులందరూ బాల్యం నుంచే విభిన్నంగా ఆలోచించే అలవాటును పెంచుకోవాలని గుంటూరులోని టొబాకో బోర్డు చైర్మన్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు, ఐఏఎస్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి విజ్ఞాన్ బాల మహెూత్సవ్ శనివారం అంగరంగ వైభవంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరులోని టొబాకో బోర్డు చైర్మన్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు, ఐఏఎస్ మాట్లాడుతూ ప్రస్తుతమున్న కాంపిటీటివ్ ప్రపంచంలో విద్యార్థులు విభిన్న ఆలోచనలు, క్రియేటివిటీతో ముందుకు దూసుకుపోవాలన్నారు. ప్రతి విద్యార్థి కూడా మూడు వ్యాపకాలను ( ఇండోర్ గేమ్, అవుట్‌డోర్ గేమ్, హాబీ) పెంపొందించుకోవాలన్నారు. ఈ మూడు



వ్యాపకాలను మీరు బాగా పెంపొందించుకున్నట్లైతే మీరు అనుకుంటున్న లక్ష్యాన్నే అవే దరిచేరుస్తాయన్నారు. జీవితంలో ఎప్పుడు కూడా సెల్ఫ్ రెస్పెక్ట్, ఇంటిగ్రిటీ విషయంలో కాంప్రమైజ్ అవ్వద్దన్నారు. మనం చేసే పనులు మన తల్లిదండ్రులు గర్వపడేలా ఉండాలన్నారు. దేశం మీలాంటి యువత కోసమే ఎదురుచూస్తోందని పేర్కొన్నారు. మీ కథలో మీరే హీరోగా ఉండాలని, జీవితంలో మీరు ఏమి సాధించాలనుకుంటున్నారో అదే సాధించేవరకు అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులందరూ ఎప్పుడు నవ్వుతూ సంతోషంగా ఉండాలన్నారు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఆలోచిస్తూ... వీలైనంత వరకు పక్క వాళ్లతో సంతోషంగా గడపడానికి ప్రయత్నించాలన్నారు. నేనైతే ఇప్పటివరకు నాకు నచ్చిన పనిని మాత్రమే చేస్తున్నానని తెలియజేసారు. మీకు ఏ రంగంలో ఇష్టం ఉంటే ఆ రంగంలోకి వెళ్లిపోండని విద్యార్థులకు సూచించారు.లిలిమంచి స్థాయికి ఎదగాలి : విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య.విద్యార్థులందరూ బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆకాంక్షించారు. పది మందితో కలిసి ఆడి పాడాలని, ఇటువంటి ఉత్సవాల్లో పాల్గొనడం వలన ఎవరితో ఎలా మెలగాలో తెలుస్తుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఎమోషనల్‌గాను, మెంటల్‌గాను ధృఢంగా ఉండాలన్నారు. ఓటములను తట్టుకునే మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకుని సంపూర్ణమైన వ్యక్తిత్వం సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని, దాని సాధించేంతవరకు అవిశ్రాంతంగా కష్టపడాలన్నారు. మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడలో మక్కువ చూపించాలని పిలుపునిచ్చారు. ఆటలలో విద్యార్థులు సమూహంగా ఆడటం వలన నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలియజేశారు. విజ్ఞాన్ బాల మహెూత్సవ్ 2కే25 విజేతలు.రాష్ట్ర స్థాయి విజ్ఞాన్ బాల మహెూత్సవ్‌లో భాగంగా మొత్తం 50 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందించారు. వందకుపైగా విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులుబాల మహెూత్సవ్‌లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని వివిధ స్కూల్స్ నుంచి విద్యార్థులు వేలాదిగా తరలివచ్చారు. 5వేల మందికి పైగా విద్యార్థులు ఆయా క్రీడాంశాల్లో పాల్గొన్నారు. సర్టిఫికెట్లు, మెమెంటోలతో పాటు విలువైన నగదు బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, లారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి

## సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన భీమ్ భరత్..!"



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):షాబాద్ మండలం కి సంబంధించిన ముఖ్య మంత్రి సహాయ నిధి కొరకు గౌరవనీయులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆద్వర్యంలో దరఖాస్తు చేసుకోగా వారికి 4 ,52,500/- లక్షల రూపాయల రాములు గౌడ్ - హైతాబాద్ -55,000/-టీ నర్సింలు - రేగడి దోస్వాడ - 60,000/ఏ లక్ష్మి - కేసారం 60,000/-అంజయ్య బి - పటేల్ గూడ 37,500/-హరీష్ గౌడ్ జి - బోడం పహాడ్ 60,000/-ఎన్ మాధవి లత - మాచాన్ పల్లీ 60,000లి నరసమ్మ - తిర్మలాపూర్ 60,000/-సలహా బేగం - పోతుగల్ - 60,000/-లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ....మరియు వీరితో పాటుగా పాల్గొన్న సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్



సురేందర్ రెడ్డి , టీ పి సి సి కార్యదర్శి రామ్ రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు , చెన్నయ్య గారు , యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి , సురేందర్ రెడ్డి , షా బాద్ మాజీ సర్పంచ్ రవీందర్ , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు శ్రీరామ్ రెడ్డి , అత్తర్ పాషా , రేగడి దోశ్వాడ ఆనంద్ ,మండల ఆయా గ్రామాల నుంచి వచ్చిన సీనియర్ నాయకులు మండల ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్లు అన్నీ సంఘాల అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ లు మాజీ ఎం పి టి సి లు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ చైర్మన్మ్ లు , మహిళా నాయకులు తదితరులు , అభిమానులు పాల్గొన్నారు

## తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అత్యవసర సర్వసభ్య సమావేశం...

### తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్....



రామగుండం(జనం రిపోర్టర్ ): పెద్దపల్లి జిల్లా రామగుండం: పెద్దపల్లి జిల్లా పట్టణంలోని తెలంగాణ గెజిటెడ్అధికారుల సంఘం కార్యాలయంలో శనివారం గెజిటెడ్ అధికారుల సంఘం అత్యవసర సర్వసభ్య సమావేశము తూము రవీందర్ పటేల్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించబడినది.ఇట్టి సమావేశం లో ఈ క్రింది విషయాలపై చర్చించి సమావేశంలో తీర్మానించి జిల్లా కలెక్టర్ పెద్దపల్లి కి,రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ కి తగు చర్య నిమిత్తం పంపించనైనది.గత మూడు రోజుల నుండి రాష్ట్రంలో వివిధ జిల్లాలలో, పెద్దపెల్లి జిల్లాలో అధికారులు ఉద్యోగులు ఉద్యోగ పరంగా ఒత్తిడికి గురై, గుండెపోటుతో మరణించడం, ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది ఇంకను వివిధ శాఖల ఉద్యోగులు అధికారులు రకరకాల ఒత్తిడికి గురై వ్యక్తిగత జీవితాలకు,కుటుంబ సభ్యులకు దూరమై ఆవేదనకు గురవుచున్నారు.గత సంవత్సరం నుండి పరిశీలిస్తే కొన్ని శాఖల ఉద్యోగులు అధికారుల ఒత్తిడి తక్కువ సమయంలో క్షేత్ర పరిశీలన చేసి , రికార్డులు పరిశీలించి, నివేదికలు సమర్పించే సమయంలో ఇబ్బందులు గురవుతున్నారు. ఆ విధంగా రకరకాల అనారోగ్య సమస్యలతో కుటుంబ సభ్యుల బాధ్యతలు, సరియైన సమయంలో నిర్వహించలేకపోవడం లాంటి విషయాలలో కృంగిపోయి మానసిక ఆందోళన గురై, ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్న ఉద్యోగులకు, అధికారులకు విన్నపము ఏమిటంటే మిమ్ములను ఒకవేళ అధికారులు ఒత్తిడికి గురి చేస్తే అధికారి పై అధికారికి గాని సంఘాల నాయకుల దృష్టికి తీసుకెళ్లగలరని ఆశిస్తున్నాం.అలాగే జిల్లాలో పనిచేసే అన్ని శాఖల అధికారులకు విన్నపం మీరు మీ పై అధికారుల మన్ననలు పొందుటకై క్రింది స్థాయి అధికారులను, ఉద్యోగులను ఒత్తిడికి గురిచేసి వారి జీవితాలతో ఆడుకో వద్దని,ప్రతి ఉద్యోగి కి కూడా కుటుంబ బాధ్యతలు ఉంటాయని వారు కూడా హెూదాలో చిన్న పదవి అయినా ప్రభుత్వ ఉద్యోగి అని విషయము గుర్తుంచుకొని ఉద్యోగుల హక్కులను కాపాడవలసినదిగా మన పెద్దపెల్లి జిల్లా ఉద్యోగులు ఫ్రెండ్లీ జిల్లాగా మన జిల్లా కలెక్టర్ కి రాష్ట్రంలో మంచి పేరు వచ్చేలా కృషి చేయాలని కోరినారు.ఒకవేళ అధికారులు కిందిస్థాయి ఉద్యోగులను ఉత్తిడికి గురి చేస్తే, సంఘ పరంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్ట వలసి వస్తుందని పేర్కొన్నారు.అలాగే ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపుదల ఆలోచనలో ఉంటే ఆ పనికి తగ్గ సరిపడే ఉద్యోగులు లేక, మిగతా వారి పని భారం కొంతమంది ఉద్యోగులపై పడేసరికి ఒత్తిడికి గురవుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వ అధికారుల దృష్టికి ఇట్టి విషయాలను జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ద్వారా నివేదికల రూపంలో పంపవలెనని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లెంకల బ్రహ్మానంద రెడ్డి, కార్యదర్శి ఎం డి సాజిద్ అలీ, ఉపాధ్యక్షులు డాక్టర్ గండు సురేష్, కార్యనిర్వాక కార్యదర్శి తోడేంగ శంకర్ యాదవ్, కార్యాలయ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల కళ్లలో ఆనందం

## చీరాల ఎమ్మెల్యే ఏం ఏం కొండయ్య

## వేటపాలెం లో పింఛను పంపిణీ



వేటపాలెం (జనం రిపోర్టర్ ):పింఛన్ తీసుకునే సమయంలో లబ్దిదారుల కళ్ళల్లో ఆ నందాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వేటపాలెం ఆక్స మసీదు సెంటర్ వద్ద ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పర్యటించారు. స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చీరాల ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,



లబ్దిదారుల సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం రాజేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ నాగరాజు, వేటపాలెం పంచాయతీ సెక్రెటరీ మోహన్ రంగారావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు నాసిక భద్రయ్య, అందే శీను, షేక్ సమీ, పల్లపోలు శ్రీనివాసరావు, దోగిపర్తి బాలకృష్ణ, జనసేన నాయకులు కొత్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన భీమ్ భరత్..!"



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : షాబాద్(జనం రిపోర్టర్ ):షాబాద్ మండలం కి సంబంధించిన ముఖ్య మంత్రి సహాయ నిధి కొరకు గౌరవనీయులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆద్వర్యంలో దరఖాస్తు చేసుకోగా వారికి 4 ,52,500/- లక్షల రూపాయల రాములు గౌడ్ - హైతాబాద్ - 55,000/-టీ నర్సింలు - రేగడి దోస్వాడ - 60,000/ఏ లక్ష్మి - కేసారం 60,000/- అంజయ్య బి - పటేల్ గూడ 37,500/-హరీష్ గౌడ్ జి - బోడం పహాడ్ 60,000/-ఎన్ మాధవి లత - మాచాన్ పల్లీ 60,000లి నరసమ్మ - తిర్మలాపూర్ 60,000/-సలహా బేగం - పోతుగల్ - 60,000/-లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ....మరియు వీరితో పాటుగా పాల్గొన్న సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి , టీ పి సి సి కార్యదర్శి రామ్ రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు , చెన్నయ్య గారు , యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి , సురేందర్ రెడ్డి , షా బాద్ మాజీ సర్పంచ్ రవీందర్ , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు శ్రీరామ్ రెడ్డి , అత్తర్ పాషా , రేగడి దోశ్వాడ ఆనంద్ ,మండల ఆయా గ్రామాల నుంచి వచ్చిన సీనియర్ నాయకులు మండల ప్రజా ప్రతినిధులు



సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్లు అన్నీ సంఘాల అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ లు మాజీ ఎం పి టి సి లు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ చైర్మన్మ్ లు , మహిళా నాయకులు తదితరులు , అభిమానులు పాల్గొన్నారు .....

## ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనటువంటి వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి....

### అంతర్గాం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్ కు కు వినతి పత్రం సమర్పించిన అంతర్గం టిటిఎస్ మాజీ ఉపసర్పంచ్ ఇండిపెల్లి విజయ్....



రామగుండ:(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 01. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ ఇళ్లకు అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను కేటాయించాలని, టి టి ఎస్ అంతర్గం మాజీ ఉపసర్పంచ్ ఇండిబెల్లి విజయ్ అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... టి టి ఎస్ అంతర్గాం గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారి కుటుంబాలకు తక్షణమే ఇళ్ల స్థలాలను కేటాయించాలని, టి టి ఎస్ అంతర్గం గ్రామ ప్రజల పక్షాన అంతర్గం తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని,దానికి అంతర్గాంతహసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్ సానుకూలంగా స్పందించి, తక్షణమే ప్రభుత్వ భూములు ఖాళీ స్థలాలలో వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తెలపడం జరిగిందని, టి టి ఎస్ అంతర్గం మాజీ ఉపసర్పంచ్ ఇండిబెల్లి విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టి టి ఎస్ అంతర్గం మాజీ ఉపసర్పంచ్ ఇండి బెల్లి విజయ్, పెరుమండ్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన షేక్ హాజీ అలీ....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 01.శనివారం స్థానిక గోదావరిఖని పట్టణంలోని లేబర్ కోర్టు పక్కన శనివారం గాంధీనగర్ నూరాణి అరబిక్ స్కూల్లోడాక్టర్ భవ్య కంటి హాస్పటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ, ఈ సందర్భంగా షేక్ హాజీ అలీ మాట్లాడుతూ.. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లో నిరుపేద ప్రజలకు కంటి చూపు సరిగా లేక కళ్ళలో నుండి నీరు రావడం, వారికోసం ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని ఆర్గనైజేషన్ అధ్యక్షుడు అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యురాలు డాక్టర్ భవ్య, వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకున్నారు. రాబోయే రోజుల్లో ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ తరపున ప్రజలందరికీ మరిన్ని సేవలు చేయబోతున్నట్లు అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాస్టర్ వారెంట్ ఆఫీసర్, మల్టీ-వే ఆపరేషన్ లేదా సవరణ పని క్రమం వర్కింగ్ ప్రెసిడెంట్ మీరు జాకీర్ అలీ, జనరల్ సెక్రెటరీ షేక్ హుస్సేన్ బాజీ, జానీ అర్ష్, జాయింట్ సెక్రటరీలు ఎండి హసేన్, ఎండి ముబీన్. కోశాధికారి సయ్యద్ మోహిన్, లీగల్ అడ్వైజర్ ఎండి షానవాస్ చీఫ్ సెక్రటరీ ఎండి మునవర్, వైద్య సిబ్బంది సుమా, భాగ్య, షాహిద్, ఆటో యూనియన్ మాజీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ బురఖాన్, అఫ్జల్, టిప్పు, అన్వర్, ఆఫ్రిది, షఫీ, సయ్యద్ ఖాదర్ అలీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 12 లక్షల వరకు పన్ను మినహాయింపు స్వల్ప ఊరట మాత్రమే

కరీంనగర్, (జనం రిపోర్టర్ ):పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 12 లక్షలు వరకు టాక్స్ మినహాయించడం వల్ల జూనియర్, మధ్యతరగతి ఉద్యోగ ఉపాధ్యాయులకు కాస్త లాభం చేకూరుతుందని సీనియర్ ఉపాధ్యాయులకు పెద్దగా ప్రయోజనం ఉండకపోవచ్చు అని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా రవీంద్ర చారి పేర్కొన్నారు. నూతన పన్ను విధానం వల్ల వివిధ రకాల సేవింగ్స్ కి అవకాశం తక్కువ ఉంటుందన్నారు. పెన్షనర్లను పూర్తిగా ఆదాయపుపన్ను నుంచి మినహాయిస్తే బాగుండేది అన్నారు 50వేల పాఠశాలలకు అటల్ టింకరింగ్ ల్యాబ్లు కేటాయించడం శుభ పరిణామం అయితే తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో డిఫెన్స్ కోర్సులకు సంబంధించి మరింత ఉత్తేజం ఇవ్వాల్సి ఉండిందన్నారు..

## 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలలో స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై విభాగంలో కాంస్య పతకం తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ ఐజి రమేష్ రెడ్డి చేతి మీద అందుకున్న వంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు




వరంగల్ (జనం రిపోర్టర్ ): రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలు 28 జనవరి నుండి 01 ఫిబ్రవరి వరకు 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2025 కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై విభాగంలో కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) ను తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ ఐజి రమేష్ రెడ్డి వంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) ఈత పోటీలలో కాంస్య పతకం సాధించినందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్), వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ జట్టు మేనేజర్ ఏ.సి.పి నాగయ్య, స్విమ్మింగ్ ఇంచార్జ్ ఆర్.ఐ (ఎం.టి ఓ) టీ.శ్రీధర్, పోలీస్ ఉన్నతాధికారులు మరియు క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## సిలోన్ కాలనీ ఖాళీ స్థలంలో ఎటువంటి ఆక్రమణలు చేయ రాదుఎం. అర్. ఓ పి. పార్వతి






వేటపాలెం, ఫిబ్రవరి 1 (జనం రీపోటర్ ): మండల పరిధిలోని దేశాయిపేట పంచాయితీ సిలోన్ కాలనీ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో ఎటువంటి ఆక్రమణలు చేయరాదని తహశీల్దార్ పి పార్వతి తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ దేశాయిపేట పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 370 లో 4.50 యూనిట్ల భూమి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కు సిలోన్ కాలనీ కాంధీశికులకు కోర్టులో వివాదం జరుగుతుందని, ఐతే ఈ ప్రాంతంలో సిలోన్ కాలనీ వాసులు చిన్నచిన్న రేకుల షెడ్డు ఏర్పాటు చేయడంతో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు మేరకు అక్కడికి చేరుకొని ఇరుపక్షాలకు సంబంధించిన ఆక్రమణలను తొలగించడం జరిగిందన్నారు. ఎటువంటి వివాదాలు జరగకుండా భూమిపై ఎవరు వెళ్లకుండా ఉండేందుకు సిఆర్పిసి 145 ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ ఐ ఎం వెంకటేశ్వర్లు, వీఆర్వోలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవస్థానం వద్ద భద్రతా ఏర్పాట్లు




వేటపాలెం ఫిబ్రవరి, 1 ( జనం రిపోర్టర్ ) మండల పరిధిలోని కటారి పాలెం బై పాస్ రోడ్డు కూడలి వద్ద గల శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం ఉదయం 9.30 గంటలకు పల్నాటి అంకమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుగుతుంది. అనంతరం అన్న సమారాధన జరుగుతున్న సందర్భంగా వేటపాలెం ఎస్ ఐ ఎం. వెంకటేశ్వర్లు భద్రత ఏర్పాట్ల దృష్ట్యా ఆలయ నిర్వాహకులతో జరగనున్న కార్యక్రమం వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంది కనుక వచ్చిన భక్తులు తమ వస్తువుల విషయంలో తగు జాగ్రత్త ఉండాలని తెలిపారు. గుడి రోడ్డు మార్గం లో ఉంది కనుక ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తామని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు స్థానిక తిలక్ నగర్ చౌరస్తాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు....

### పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 01.రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు స్థానిక తిలక్ నగర్ చౌరస్తాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పనులను పర్యవేక్షించిన పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ఈ కార్యక్రమం లో వారిలో తాజా మాజీ కార్పొరేటర్ ఎండి ముస్తఫా, నాయకులు గట్ల రమేష్, ఇండ్ల ఓదెలు, ధూళికట్ట సతీష్, మామిడాల చంద్ర మౌళి, సోహైల్ లతో పాటు తదితరులున్నారు.

## వికారాబాద్ జిల్లా విద్యుత్ కార్యాలన్నీ ప్రారంభించారు. కానీ

### అందులో దళితుడు అయినటువంటి డి ఈ..సంజీవి పేరు మాత్రం ఎక్కడ..!! అంబేద్కర్ చిత్రపటాన్ని నూతన భవనంలో పెట్టినందుకు శిలాఫలకంలో డి ఈ సంజీవి పేరును తీసివేత న్యాయమేనా..!!

### తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సభాపతి స్పీకర్ ప్రసాద్ కుమార్ఇది న్యాయమేనా అంటున్న విద్యుత్ సిబ్బంది..!!



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని33/11విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన అనంతరం, 3.52 కోట్లతో వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన జి జి ఎస్ పి డి సి ఎల్ ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..!!**

వికారాబాద్ జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్ ):వికారాబాద్ జిల్లా కేంద్రంలోని 33/ విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం రూ. 3.52 కోట్లతో వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన టీజీఎస్ పిడిసిఎల్ సంస్థ ఎస్ ఈ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్.ఇదిలా ఉంటే ఎస్ ఈ కార్యాలయం భవనంలోని శిలాఫకలంలో వికారాబాద్ డి ఈ దళితుడు కావడంతో అతని పేరును తొలగించడం చర్చనీయా అంశమైంది. విద్యుత్ కాంట్రాక్టర్లు తక్షణమే డి ఈ టి సంజీవి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. డి ఈకార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించమని పై అధికారులు దీని ఒత్తిడి చేసి రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించిన పై అధికారులు. ఇలాంటి చర్యలు ఈ దళిత వికారాబాద్ నియోజకవర్గంలో జరగడం గమనార్హం. ఎస్ సి లీలావతిని డి ఈ సంజీవి పేరు శిలాఫలకంలో ఎందుకు లేదు మేడం అని అడిగితే ఆమె తక్షణమే నాకు సంబంధం లేదు అంటూ చెబుతూ మాట దాటావేసి వెళ్లిపోవడం జరిగింది.శిలాఫలకంలో డిఈ సంజీవ పేరు చేర్చి క్షమాపణ చెప్పాలి చెప్పని మరుక్షణంతో తక్షణమే ఈ అంశాన్ని తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్తామని విద్యుత్ కాంట్రాక్టర్ మరియు విద్యుత్ సిబ్బంది డిమాండ్ చేశారు.



## ద్విచక్ర వాహనం ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు



శంకరపట్నం (జనం రిపోర్టర్ ): శంకరపట్నం మండలం మత్త గ్రామ శివారులో ద్విచక్ర వాహనం ఢీకొని ఓ మహిళ తలకు తీవ్ర గాయాలయ్యాయి. మక్త గ్రామానికి చెందిన ఎల్కపల్లి నరసమ్మ( 52) శనివారం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ముత్తారం గ్రామానికి చెందిన బండ పరుశరాములు తన భార్య వెంకటమ్మ తో కలిసి మానకొండూరులోని బంధువుల దశదినకర్మకు వెళ్లి వస్తుండగా మక్త గ్రామ శివారులో వెనుకవైపు నుండి నరసమ్మను ఢీకొనడంతో నరసమ్మతలకు బలమైన గాయం అయింది. అది గమనించిన స్థానికులు 108కు పిర్యాదు చేయగా సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి,పైలెట్ సదన్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకొని నరసమ్మకు ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## మానవత్వం చాటుకున్న అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్..



- బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):యాచుకులకు భోజనం దుప్పట్లు పంపిణీ చేసిన... బాపట్ల అడిషనల్ ఎస్పి టిపి విఠలేశ్వర్. బాపట్ల పట్టణంలో ఉన్న శివాలయం దగ్గర ఉన్న యాచుకులకు శనివారం సాయంత్రం బాపట్ల అడిషనల్ ఎస్పీ భోజనం దుప్పట్లను పంపిణీ చేశారు.. సందర్భంగా వారు మాట్లాడుతూబీ అనాధలను యాచుకులకు పట్టణంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. యాచకులు ప్రతినిత్యం రాత్రి సమయంలో దేవాలయాల దగ్గర ఫుట్ పాత్ లపై నిద్రిస్తున్నారు వారికి కొంత ఉపశమనం కల్పించడానికి నా వంతుగా దుప్పట్లు అలాగే భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే సమాజంలో ఉన్నటువంటి వారికి మన వంతు సాయం చేయాలని ఆయన అన్నారు.. వారి వెంట ఏవో బిల్ల శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు...

## అంగరంగ వైభవంగా బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ, వేగేశన నరేంద్ర వర్మ రాజు.



- బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):బాపట్ల పట్టణం బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు పమిడి బాస్కరరావు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు గారు మరియు మీడియా ప్రతినిధులు,తెలుగుదేశం,జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ నియోజకవర్గంలో దళిత అధికారికి అవమానం..!!






వికారాబాద్ జిల్లా (జనం రిపోర్టర్ ):వికారాబాద్ జిల్లా, ఎస్సీ రిజర్వేషన్ అసెంబ్లీ నియోజకవర్గం అయినా వికారాబాద్ లో ఓ దళిత అధికారికి అవమానం జరిగింది. ఈ నియోజకవర్గం నుండి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాన్ని శనివారం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. అయితే ఇక్కడ ఏర్పాటుచేసిన శిలాఫలకంపై విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ సంజీవ పేరును ముద్రించలేదు. దీంతో అతను దళిత వర్గానికి చెందిన అధికారి కాబట్టి, ఉన్నతాధికారులు కావాలనే ఆయన పేరును తొలగించినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై సదరు అధికారి కూడా మీడియా ముఖంగా తన ఆవేదనను వ్యక్తం చేశారు. శిలాఫలకాల ముద్రణకు ముందు జాబితాలో కంప్యూటర్ డిజైనింగ్ లోనూ ఆయన పేరు ఉన్నప్పటికీ, శిలాఫలకం పై మాత్రం ఎందుకు వేయలేదని పలువురు దళిత సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఉద్దేశ పూర్వకంగానే జరిగిందని విమర్శిస్తున్నారు. దీంతోపాటు ఆ శాఖలో దళితులపై గత కొన్ని రోజులుగా ఉన్నతాధికారులు వివక్షకు పాల్పడుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఉన్నటువంటి అంబేద్కర్ చిత్రపటాన్ని ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకువచ్చి వారం రోజుల క్రితమే తీసివేయించారని విశ్వసనీయ సమాచారం. ఈ పూర్వ రంగంలోనే డివిజనల్ ఇంజనీరు సంజీవ పేరును తొలగించారని చర్చినీయాంశం అయింది. దీనిపై వికారాబాద్ జిల్లాలోని వివిధ సంఘాల నాయకులతో పాటు, విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగులు, ఇతర శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరు వెంటనే డివిజనల్ ఇంజనీర్ సంజీవకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అంబేద్కర్ చిత్రపటాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. శనివారం డివిజనల్ ఇంజనీర్ కు జరిగిన అవమానంపై శాసనసభాపతి ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు. దీంతోపాటు ఆ శిలాఫలకాన్ని తొలగించి డీఈ పేరును జత చేసి తిరిగి ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.



# స్పోర్ట్స్ న్యూస్




## దినేష్ కార్తీక్ విధ్వంసం.. హ్యాట్రిక్ సిక్స్‌లతో హాఫ్ సెంచరీ!

సౌతాఫ్రికా టీ20 లీగ్–2025లో టీమిండియా మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ దినేష్ కార్తీక్ అద్భుతమైన ప్రదర్శన చేశాడు. ఈ టోర్నీలో పార్ల్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న కార్తీక్.. గురువారం జోబర్గ్ సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో మెరిశాడు. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన డీకే.. ప్రత్యర్థి బౌలర్లను ఊతికారేశాడు.దముఖ్యంగా జోబర్గ్ పార్ట్‌టైమ్ బౌలర్ విహాన్ లుబ్బేకు కార్తీక్ చుక్కలు చూపించాడు. పార్ల్ ఇన్నింగ్స్ 13వ ఓవర్ వేసిన లుబ్బే బౌలింగ్‌లో కార్తీక్ వరుసగా మూడు బంతుల్లో మూడు సిక్సర్లు బాదాడు. ఓవరాల్‌గా 39 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 56 పరుగులు చేశాడు. అతడి విరోచిత ఇన్నింగ్స్ ఫలితంగా పార్ల్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. రాయల్స్ బ్యాటర్లలో కార్తీక్‌తో పాటు రూబిన్ హెర్మాన్(28) రాణించాడు. సూపర్ కింగ్స్ బౌలర్లలో డెవాన్ ఫెరీరా, సిపామల తలా మూడు వికెట్లు పడగొట్టారు. వీరితో పాటు విల్జోయెన్, తహీర్ తలా వికెట్ పడగొట్టారు. అనంతరం 151 పరుగుల లక్ష్యాన్ని జోబర్గ్ సూపర్ కింగ్స్.. 17.5 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి చేధించింది. సూపర్ కింగ్స్ కెప్టెన్? డుప్లెసిస్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. డుప్లెసిస్ 55 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్సలతో 87 పరుగులు చేశాడు. రాయల్స్ బౌలర్లలో లుంగి ఎంగిడీ, ముజీబ్, కీత్ డడ్జియన్ తలా వికెట్ సాధించింది. ఇక ఈ విజయంతో సూపర్ కింగ్స్?? ప్లే ఆఫ్స్‌కు బెర్త్‌కు మరింత చేరువైంది.

జోరు తగ్గని డీకే..

కాగా గతేడాది ఐపీఎల్ సీజన్ తర్వాత అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు కార్తీక్ వీడ్కోలు పలికాడు. బీసీసీఐతో పూర్తిగా తెగదింపులు చేసుకున్న కార్తీక్ సౌతాఫ్రికా టీ20లో ఆడాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో అతడిని పార్ల్ రాయల్స్ సొంతం చేసుకుంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడిన కార్తీక్‌కు పెద్దగా బ్యాటింగ్ చేసే అవకాశం లభించలేదు.

జోరూట్, డేవిడ్ మిల్లర్ వంటి కీలక ఆటగాళ్లు సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌కు దూరమయ్యారు. దీంతో కార్తీక్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం? కాస్త ముందుగానే లభించింది. దీంతో తనకు వచ్చిన అవకాశాన్ని డికే సద్వినియోగపరుచుకున్నాడు. తొలి ఎస్ఎ 20 హాఫ్ సెంచరీని కార్తీక్ నమోదు చేశాడు. 39 ఏళ్ల కార్తీక్ 362 టీ20 ఇన్నింగ్స్‌లలో 27.09 సగటు, 136.83 స్ట్రైక్ రేట్‌తో 7504 పరుగులు చేశాడు. ఇందులో 35 అర్ధ శతకాలు ఉన్నాయి. అలాగే తన టీ20 కెరీర్‌లో ఇప్పటివరకు 261 సిక్సర్లు, 722 ఫోర్లు కొట్టాడు. అటు ధోనీ 342 టీ20 ఇన్నింగ్స్‌లలో 38.11 సగటుతో 7,432 పరుగులు చేశాడు. ఇందులో 28 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే 517 ఫోర్లు, 338 సిక్సర్లు బాదాడు.

## డబుల్ సెంచరీతో కదం? తొక్కిన ఖ్వాజా.. దిగ్గజాల సరసన చోటు

గాలే వేదికగా శ్రీలంక , ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో రికార్డుల మోత మోగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా రికార్డు స్కోర్ సాధించింది. వ్యక్తిగతంగానూ ఈ మ్యాచ్‌లో పలు రికార్డులు నమోదయ్యాయి. ఆసీస్ వెటరన్ బ్యాటర్ ఉస్మాన్ ఖ్వాజా కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీ సాధించగా.. స్టీవ్ స్మిత్ టెస్ట్‌ల్లో తన 35వ సెంచరీని నమోదు చేశాడు. ఈ మ్యాచ్‌లో మరో ఆసీస్ ఆటగాడు సెంచరీతో మెరిశాడు. జోస్ ఇంగ్లిస్ ఆసీస్ తరఫున తన అరంగేట్రం టెస్ట్‌లోనే శతక్కొట్టి రికార్డుల్లోకెక్కాడు. జట్టు స్కోర్ పరంగానూ ఆసీస్ ఈ మ్యాచ్‌లో రికార్డు సృష్టించింది. ఆసియా పిచ్‌లపై ఆసీస్‌కు ఇదే అత్యధిక స్కోర్.

### దిగ్గజాల సరసన చేరిన ఖ్వాజా



ఆసీస్ ఓపెనర్ ఉస్మాన్ ఖ్వాజా ఈ మ్యాచ్‌లో 352 బంతులు ఎదుర్కొని 16 బౌండరీలు, సిక్సర్ సాయంతో 232 పరుగులు చేశాడు. కెరీర్‌లో తన డబుల్ సెంచరీని ఖ్వాజా 38 ఏళ్ల 43 రోజుల వయసులో సాధించాడు. ఆసీస్ తరఫున క్రికెట్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ మాత్రమే ఖ్వాజా కంటే లేటు వయసులో డబుల్ సెంచరీలు చేశాడు. బ్రాడ్‌మన్ 38 ఏళ్ల 108 రోజుల వయసులో ఒకసారి.. 39 ఏళ్ల 149 రోజుల వయసులో మరోసారి డబుల్ సెంచరీలు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యంత లేటు వయసులో డబుల్ సెంచరీ చేసిన రికార్డు సౌతాఫ్రికాకు చెందిన ఎరిక్ రోవన్‌కు దక్కుతుంది. రోవన్ 42 ఏళ్ల 6 రోజుల వయసులో డబుల్ సెంచరీ సాధించాడు. టెస్ట్ క్రికెట్‌లో ఖ్వాజా కంటే లేటు వయసులో డబుల్ సెంచరీలు సాధించిన ఆటగాళ్ల జాబితాలో జాక్ హాబ్స్, వినూ మన్కడ్, గ్రహం గూచ్, యూనిస్ ఖాన్, శివ్‌నరైన్ చంద్రపాల్ వంటి దిగ్గజాలు ఉన్నారు. వీరిలో భారత్‌కు చెందిన వినూ మన్కడ్ 38 ఏళ్ల వయసులో రోజుల వ్యవధిలో రెండు సార్లు డబుల్ సెంచరీలు సాధించాడు.మ్యాచ్ విషయానికొస్తే.. ఉస్మాన్ ఖ్వాజా (232) డబుల్ సెంచరీతో.. స్టీవ్ స్మిత్ (141), జోస్ ఇంగ్లిస్ (102) సెంచరీలతో కదంతొక్కడంతో ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 6 వికెట్ల నష్టానికి 654 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో ఖ్వాజా, స్మిత్, ఇంగ్లిస్‌తో పాటు ట్రవిస్ హెడ్ (57), అలెక్స్ క్యారీ (46 నాటౌట్) కూడా రాణించారు. లబూషేన్ (20), వెబ్‌స్టర్ (23), స్టార్క్ (19 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. లంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య, జెఫ్రీ వాండర్సే తలో మూడు వికెట్లు పడగొట్టారు.అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లు కోల్పోయి 44 పరుగులు చేసింది.లంక బ్యాటర్లు ఒషాడో ఫెర్నాండో, దిముత్ కరుణరత్నే, ఏంజెలో మాథ్యూస్ తలో ఏడు పరుగులు చేసి ఔట్ కాగా.. చండీమల్ (9), కమిందు మెండిస్ (13) క్రీజ్‌లో ఉన్నారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు శ్రీలంక ఇంకా 610 పరుగులు వెనుకపడి ఉంది.

## కోహ్లి తెచ్చిన కిక్...






### రైల్వేస్, ఢిల్లీ రంజీ మ్యాచ్‌కు అనూహ్య స్పందన

### బ్రహ్మరథం పట్టిన అభిమానులు

### 27 వేల మంది ప్రేక్షకుల హాజరు

### బ్యాటింగ్ చేయనున్న కోహ్లి

**సాధారణంగా రంజీ మ్యాచ్ జరుగుతోందంటే.. వంద మంది ప్రేక్షకులు ఆట చూసేందుకు రావడం కూడా కష్టమైన ఈ రోజుల్లో... గురువారం న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం (గతంలో ఫిరోజ్ షా కోట్లా మైదానం) కిక్కిరిసిపోయింది. ఎటు చూసినా జనమే... ఇసుక వేస్తే రాలనంత మంది అభిమానులు రంజీ మ్యాచ్ చూసేందుకు పోటెత్తారు. సుదీర్ఘ కాలంగా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉన్న టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి 2012 తర్వాత తొలిసారి ఢిల్లీ జట్టు తరఫున రంజీ మ్యాచ్ ఆడుతుండటంతో అభిమానులు బ్రహ్మరథం పట్టారు. మ్యాచ్ ప్రారంభానికి మూడు గంటల ముందు నుంచే క్యూ లైన్లు నిండిపోగా... ఢిల్లీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ సంఘం (డీడీసీఏ) చేసిన ఏర్పాట్లకు మించి ప్రేక్షకులు మైదానానికి తరలివచ్చారు. అభిమానులు భారీగా వస్తారని ముందే అంచనా వేసిన డీడీసీఏ... స్టేడియంలోని 6 వేల సామర్థ్యం గల 'గౌతమ్ గంభీర్ స్టాండ్'ను తెరవగా... కాసేపట్లోనే అది నిండిపోయి స్వల్ప తొక్కిసలాట జరిగింది.**

న్యూఢిల్లీ: భారత స్టార్ క్రికెటర్లు బరిలోకి దిగితే... దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌లు కూడా కళకళలాడు తాయని నిజమైంది. రంజీ ట్రోఫీ చివరి రౌండ్ లీగ్ మ్యాచ్‌లో భాగంగా గురువారం అరుణ్ జైట్లీ స్టేడియంలో రైల్వేస్, ఢిల్లీ జట్ల మధ్య మ్యాచ్‌కు ప్రేక్షకుల నుంచి అసాధారణ స్పందన లభించింది. 2012 తర్వాత భారత దిగ్గజం విరాట్ కోహ్లి రంజీ మ్యాచ్‌లో ఆడేందుకు సిద్ధం కావడమే దీనికి కారణం. కోహ్లి ఆటతీరును ప్రత్యక్షంగా చూసేందుకు ప్రేక్షకులు ఉదయం నుంచే ఎగబడ్డారు. ఫలితంగా మైదానం అభిమానులతో నిండిపోయింది. 'రంజీ ట్రోఫీలో ఇలాంటి సందడి గతంలో ఎప్పుడూ చూడలేదు. దేశవాళీ మ్యాచ్‌లు చూసేందుకు అభిమానులు ఈ స్థాయిలో వస్తారని ఎప్పుడూ ఊహించలేదు. ఇదంతా కేవలం ఒక్క వ్యక్తి కోసమే. వచ్చిన వాళ్లంతా కోహ్లి నామస్మరణ చేస్తున్నారు' అని మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన ఓ భారత మాజీ క్రికెటర్ అన్నాడు. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) కార్యదర్శి అశోక్ శర్మ మాట్లాడుతూ... '30 ఏళ్లుగా ఢిల్లీ క్రికెట్‌ను గమనిస్తున్నా. రంజీ ట్రోఫీలో ఇలాంటి దృశ్యాలు చూడలేదు. కోహ్లి ఆదరణకు ఇది నిదర్శనం. మొదట ఒక గేట్ ద్వారానే అభిమానులను అనుమతించాం. తర్వాత పరిస్థితిని బట్టి మైదానంలోని అన్ని గేట్లు తెరిచాం' అని అన్నాడు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కెరీర్‌లో చివరగా ఆడిన రంజీ మ్యాచ్‌కు ఇప్పటి వరకు అత్యధికంగా 8 వేల పైచిలుకు మంది అభిమానులు హాజరు కాగా... గురువారం రైల్వేస్%-%ఢిల్లీ మ్యాచ్ చూసేందుకు 27 వేల మందికి పైగా ప్రేక్షకులు పోటెత్తారు.

**అదే సమయంలో మైదానం వెలుపల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కార్యక్రమం జరుగుతుండటంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది... 11 వేల సామర్థ్యం గల 'బిషన్ సింగ్ బేడీ స్టాండ్'లోకి అభిమానులను అనుమతించారు. తొలి రోజు ఏకంగా 27 వేల మంది కంటే ఎక్కువ మంది ప్రేక్షకులు హాజరైనట్లు సమాచారం.**

#### ఈరోజు క్రీజులోకి రానున్న కోహ్లి

ఎలైట్ గ్రూప్ 'డి'లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన ఢిల్లీ కెప్టెన్ ఆయుశ్ బదోనీ ఫీల్డింగ్ చేయాలని నిర్ణయించుకున్నా... అభిమానుల ఉత్సాహం మాత్రం తగ్గలేదు. 'గంటలకొద్దీ నిలబడి మైదానంలోకి వచ్చింది... కోహ్లిని చూసేందుకే. అతడు ఫీల్డింగ్ చేసినా మాకు ఆనందమే' అని ప్రేక్షకుల్లోని ఒక గృహిణి పేర్కొనగా... కోహ్లి ఆట చూసేందుకే పాఠశాల నుంచి వచ్చామని పలువురు విద్యార్థులు చెప్పారు. రెండో స్లిప్‌లో ఫీల్డింగ్ చేసిన కోహ్లి... అభిమానులకు చేతులు ఊపుతూ అభివాదం చేయగా... ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో ఓ అభిమాని మైదానంలోకి వచ్చి కోహ్లి కాళ్లకు నమస్కరించాడు. డు.మొదట బ్యాటింగ్‌కు దిగిన రైల్వేస్ తొలి ఇన్నింగ్స్‌లో 6గ్స7.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. ఉపేంద్ర యాదవ్ (95బీ 10 ఫోర్లు, 1 సిక్స్), కరణ్ శర్మ ( 50బీ 7 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. ఢిల్లీ బౌలర్లలో నవ్‌దీప్, సుమిత్ చెరో 3 వికెట్లు తీశారు. అనంతరం ఢిల్లీ జట్టు తొలి రోజు ఆట ముగిసే సమయానికి 10 ఓవర్లలో ఒక వికెట్ నష్టపోయి 41 పరుగులు చేసింది. శుక్రవారం కోహ్లి బ్యాటింగ్‌కు రానున్న నేపథ్యంలో... మరింత మంది అభిమానులు మైదానానికి పోటెత్తడం ఖాయమే!

## సొంతమా... సమమా!

**భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య నాలుగో టి20 మ్యాచ్**
**టీమిండియా గెలిస్తే సిరీస్ 3 -1తో కైవసం**
**ఇంగ్లండ్ నెగ్గితే సిరీస్ 2- 2తో సమం**
**ఆసక్తికర పోరుకు రంగం సిద్ధం**
**రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం**




పుణే: ఓ జట్టుది సిరీస్ గెలిచే ఆరాటం... మరో జట్టుది సిరీస్‌లో నిలిచే పోరాటం... వేదికేమో పరుగుపెట్టే పుణే స్టేడియం... ఈ నేపథ్యంలో భారత్ , ఇంగ్లండ్ జట్ల మధ్య శుక్రవారం జరిగే నాలుగో టి20 అసలైన మెరుపుల మజాను పంచనుంది. ఆశించినట్లు రాత్రి ఇదే జరిగితే నిజమైన చుక్కలతో పాటు బంతి కూడా పదేపదే చుక్కల్లోకెక్కడం ఖాయం! ఈ పరుగుల విందులో పైచేయి సాధిస్తే భారత్ మ్యాచ్‌తో పాటు సిరీస్‌ను ఎగరేసుకుపోతుంది. కానీ గత మ్యాచ్‌లో పర్యాటక ఇంగ్లండ్ పట్టుబిగిస్తే మాత్రం సిరీస్ 2 - 2తో సమమవుతుంది. అప్పుడు ఇరుజట్లు ద్వైపాక్షిక సిరీస్ కోసం 'ఫైనల్స్' ఆడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో నాలుగో టి20 ఈ సిరీస్‌లోనే ఆసక్తికర సమరంగా జరగనుంది. దీంతో ప్రేక్షకులకు గత మూడు మ్యాచ్‌లుగా కరువైన టి20 విందు ఈ పోరుతో తీరుతుంది.

సామ్సన్‌కు ఏమైంది...

భారత స్టార్లు రోహిత్, కోహ్లిలు టి20లకు బైబై చెప్పడంతో తదుపరి టి20 ప్రపంచకప్‌కు కోచ్ గంభీర్ సన్నద్ధం చేసే జట్టులో ఓపెనర్ సంజూ సామ్సన్ కీలకం. కోచ్ గౌతీ వచ్చాక ప్రత్యేకించి పొట్టి ఫార్మాట్‌లో అతనికి విరివిగా అవకాశాలిస్తున్నాడు. అతనూ గత సిరీస్‌లలో వరుస సెంచరీలు, లేదంటే ఓపెనింగ్ మెరుపులతో అలరించాడు.కానీ ఇప్పుడు మాత్రం ఇంగ్లండ్ బౌలింగ్‌ను ఎదుర్కొనేందుకు ఆపసోపాలు పడుతున్నాడు. ఇది ఇన్నింగ్స్‌పై పెద్ద ప్రభావమే చూపిస్తోంది. దీనికి కెప్టెన్ సూర్యకుమార్ వైఫల్యం అదనం! దీనివల్ల టీమిండియా రెండు మ్యాచ్‌లైతే గెలిచింది కానీ... టి20లకు తగిన ఆటతీరును మాత్రం టి20 ప్రపంచ చాంపియన్ ఇంకా ఆడలేదన్నది వాస్తవం. బౌలింగ్ విభాగంలో షమీని కొనసాగించి, విశ్రాంతినిచ్చిన అర్‌ష్దీప్‌ను తుది జట్టులోకి తీసుకుంటే... గత మ్యాచ్‌లో భారీగా పరుగులు ఇచ్చుకున్న స్పిన్నర్ రవి బిష్ణోయ్‌ను పక్కనబెట్టే అవకాశముంది.

పుంజుకున్న బట్లర్ బృందం

మూడో టి20లో మెరిపించి తర్వాత కుదుపులకు గురైనా కూడా కోలుకున్న తీరు, పుంజుకున్న వైనం ఇంగ్లండ్ జట్టులో సిరీస్ ఆశల్ని రేపింది. ఇదే సమరోత్సాహంతో ఇప్పుడు వరుసగా రెండో విజయంపై కన్నేసిన బట్లర్ సేన సిరీస్‌ను 2%-%2తో సమం చేయడానికి సర్వసన్నద్ధమై ఉంది. సాల్ట్ ఓపెనింగ్‌లో దంచేస్తే ఇంగ్లండ్ జోరుకు అదనపు బలం ఖాయం. ఆర్చర్, వుడ్, కార్స్‌లతో పాటు స్పిన్‌తో కట్టిపడేస్తున్న అదిల్ రషీద్ ఉన్న బౌలింగ్ విభాగం భారత్‌కు సవాల్ విసిరేందుకు సై అంటోంది. 4 పుణేలోని మహారాష్ట్ర క్రికెట్ సంఘం (ఎంసీఏ) స్టేడియంలో ఇప్పటి వరకు భారత జట్టు నాలుగు టి20 మ్యాచ్‌లు ఆడింది. 2 మ్యాచ్‌ల్లో గెలిచి, 2 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇంగ్లండ్ జట్టుతో 2012 ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో భారత్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. మిగతా మూడు టి20 మ్యాచ్‌లు శ్రీలంక జట్టుతో జరిగాయి.

పిచ్, వాతావరణం

పుణే పిచ్ బ్యాటింగ్‌కు, ప్రత్యేకించి పొట్టి ఫార్మాట్ మెరుపులకు అనువైంది. రెండేళ్ల క్రితం శ్రీలంక 200 పైచిలుకు స్కోరు చేస్తే... ఛేదనలో భారత్ 190 వరకు వచ్చి కేవలం 15 పరుగుల తేడాతోనే ఓడింది. ఈ నేపథ్యంలో బౌలర్లకు సవాల్ తప్పదు. వాతావరణంతో ఏ సమస్యా లేదు. వానముప్పూ లేదు.

తుది జట్లు (అంచనా)

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), సామ్సన్, అభి షేక్, తిలక్‌వర్మ, హార్దిక్ పాండ్యా, సుందర్, అక్షర్, జురేల్, షమీ, రవిబిష్ణోయ్/అర్ష్ దీప్, వరుణ్.

ఇంగ్లండ్: బట్లర్ (కెప్టెన్), సాల్ట్, డకెట్, హ్యారీ బ్రూక్, లివింగ్‌స్టోన్, స్మిత్, ఓవర్టన్, కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com